ANDHRA JYOTI. Vijayawada. Regd. No. H 643

ఉదయం

Telephone: 4343

122480

చందా రేట్లు

	ఏజెంటు ద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై
ఒక మాసానికి	3-75	4-25
మూడు మాసాలకు	11-25	12-75
ఆరు మాసాలకు	22-50	25-50
సంవత్సరానికి	45-00	50-00

సబ్స్క్రయిబర్ మేనేజరు

ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

క్షౌరవృత్తికి గిరాకి

లాహోరు, డిసెంబర్ 21—

పాకిస్తాన్‌లో అందమైన అమ్మాయి లందరు ఇప్పుడు ఒక వృత్తిపై మోజుపడుతున్నారు. అది-క్షౌరవృత్తి. ఆశ్చర్యకరంగా వుంది. విద్యావతులైన యువతులు ఈ వృత్తిని చేపట్టడం వల్ల, క్షౌరకర్మ చేసే మగవారి పద్దకంటె వీరిపని ఎక్కువ మంది వస్తున్నారట. అందువల్ల, క్షౌరశాల యజమానులు కూడా తమ షాపులలో సుందరాంగులనే ఎక్కువ జీతాలతో నియమిస్తున్నారు.

సంపుటి 8 :: సంచిక 171 | విజయవాడ, డిసెంబర్ 22, 1967 శుక్రవారం | 6 పేజీలు :: 12 పైసలు

మద్రాసులో హిందీ ప్రచార సభపై విద్యార్థి ప్రదర్శకుల దాడి

కార్యాలయంలో కైట్లు, కుర్చీలు ఇతర సామగ్రి ధ్వంసం -- పెక్కు గ్రంథాలు, పత్రికలు దగ్ధం

లోకంతీరు

"కాంగ్రెసు మహాసభ హైదరాబాదులో జరుగుతుందిట!"

"ఇక్కడకూడా భూకంపం రాదుకదా, కొంపతీసి!"

ప్రపంచ తమిళ మహాసభ దృష్ట్యా ప్రస్తుతానికి ఆందోళన విరమణకు నిర్ణయం

మద్రాస్, డిసెంబర్ 21—

హిందీ వ్యతిరేక విద్యార్థి ప్రదర్శకులు నేడిక్కడ దక్షిణ భారత హిందీ ప్రచార సభ భవనంలో ప్రవేశించి అక్కడ వస్తువులను ధ్వంసం చేశారు.

విద్యార్థి ప్రదర్శకులు హిందీ ప్రచారసభ భవనంలోని కుర్చీలను, ఇతర సామగ్రిని బ్యూబులైట్లను, కిటికీ అద్దాలను ధ్వంసం చేశారు. భవనం గేటును కూడ విద్యార్థులు నాశనం చేశారు.

విద్యార్థులు హిందీ వార్తా పత్రికలను కొన్ని హిందీ పుస్తకాలను తగులబెట్టారు.

మెయిన్‌హాలులో "డౌన్ విత్ హిందీ" అని కారుతో విద్యార్థి ప్రదర్శనలు వ్రాశారు. "హిందీ ప్రచార సభను మూసివేయండి" అని కూడ ఇంగ్లీషులో వ్రాశారు.

గాంధి మండపంలోని శిలలపై వెక్కిన హిందీపై కారు పోశారు.

"హిందీ రాక్షసి" గడ్డి బొమ్మను విద్యార్థులు తగులబెట్టారు.

దాదాపు వెయ్యి మంది విద్యార్థులు రిజర్వు బ్యాంకి భవనానికి వెళ్ళి రాళ్ళతో చేసిన పెద్ద పెద్ద హిందీ అక్షరాలను తొలగించారు. కొన్ని అక్షరాలను తగులబెట్టారు.

ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలుగ చేయవద్దని హిందీలోవ్రాసిన బోర్డులను తామే తీసివేస్తులమని అధికారులు తెలిపారు. హిందీ బోర్డులను తీసివేసి అధికారులు శిలలు వుంచారు.

హిందీలో వ్రాసివున్న బోర్డులపై విద్యార్థులు తారుపోశారు. "డౌన్ విత్ హిందీ" అని రిజర్వు బ్యాంకి భవనం గోడపై వ్రాశారు.

విద్యార్థులు ప్రదర్శన జరిపినప్పుడు పోలీసులున్నారని, అయితే ఎట్టి జోక్యం కలుగ జేసుకొనలేదని బ్యాంకి అధికారులు తెలిపారు. విద్యార్థి ప్రదర్శకులు నమీపించడం తోనే రిజర్వు బ్యాంకి తలుపులను మూసివేశారు.

రాష్ట్ర విద్యామంత్రి శ్రీ వి. ఆర్. నెడుంచెజియన్ రెండు విద్యార్థి ప్రతినిధి వర్గాలు కలుసుకొన్నాయి. ఆందోళనను విరమించవలసిందని మంత్రి వారికి సూచించారు. ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వానికి విడిచిపెట్టాలని మంత్రి సూచించారు.

కొయంబత్తూరులో కూడ నేడు విద్యార్థులు కళాశాలకు హాజరుకాలేదు. హిందీని బలవంతంగా తమపై రుద్దరాదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హామీ ఇవ్వాలని విద్యార్థులు కోరుతున్నారు. ఇందుకు జనవరి 26 వ తేదీవరకు విద్యార్థులు గడువు యిచ్చారు.

అన్నాడిఎంకె శాసనసభ్యుడు తిరుచెంగోడు అన్నాదురై ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ, హిందీ వ్యతిరేక ఆందోళన సాగించగలమని కోయంబత్తూరు విద్యార్థుల హిందీ వ్యతిరేక సంఘం ప్రకటించింది.

అన్నామలై విశ్వవిద్యాలయం విద్యార్థులు నేడు పరీక్షలకు హాజరుకాలేదు.

ఆందోళన విరమణ

వారంరోజులుగా జరుగుతున్న హిందీ వ్యతిరేక ఆందోళన ఉద్యమాన్ని నేడు విద్యార్థులు విరమించారు.

మద్రాసు నగరంలో ప్రపంచ తమిళ మహాసభ జరగనున్నందున విద్యార్థులు ఆందోళనను విరమిస్తారు.

మహాసభ అనంతరం ఆందోళనను మరింత తీవ్రతరం చేయడానికి తగిన వ్యవధి వుంటగలదని మద్రాసు కళాశాల విద్యార్థుల సంఘపు అధ్యక్షుడు శ్రీ టి. ఆర్. జనార్దన్ ప్రకటించారు.

తిరిగి ఉద్యమం ప్రారంభించడానికి జనవరి 25 వ తేదీ సముచితంగా వుండగలదని ఆ రోజున హిందీవ్యతిరేక అఖిలభారత విద్యార్థి సభను కూడా ప్రారంభించగలమని ఆయన తెలిపారు.

హైదరాబాద్‌లో దలైలామాకు మంత్రులు శ్రీయుతులు కె. వి. నారాయణరెడ్డి, వి. వి. గురుమూర్తి, విజయభాస్కరరెడ్డి ప్రభృతులు స్వాగత మిచ్చినప్పటి చిత్రం: కుడివైపున ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డితో దలైలామాను చూడవచ్చు

కాంగ్రెసు మహాసభలకు హైద్రాబాద్‌లో సన్నాహాలు

హైదరాబాద్, డిసెంబర్ 21— నగరం మధ్య తరగతి కుటుంబాలకు చెందిన పరేడ్ మైదానంలో 60 లక్షల ఖర్చుతో నిర్మించబడిన లాల్ బహదూర్ స్టేడియంలో జనవరి ఏడు నుంచి పదవ తేదీవరకు కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం జరుగుతుంది.

హైదరాబాద్‌లో కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం జరపడానికి అన్ని ఏర్పాట్లు చేయవలసిందిగా ప్రదేశ్ కాంగ్రెసు కమిటీకి సూచించిన కారణంగా, వ్యవధి కూడా తక్కువుగా వున్నందున ఆంధ్ర కాంగ్రెసు నాయకులు త్వరితగతిన సమావేశానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్రస్తుతం ఎల్లిలో వున్న ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి కాంగ్రెసు మహాసభకు అన్ని ఏర్పాట్లు చేయవలసిందిగా తమ అనుచరులకు టెలిఫోన్‌లో ఆదేశాలు జారీచేశారు.

దెలిగేట్లకు వసతి సమకూర్చే విషయం అతిథ్య సంఘానికి తీవ్ర సమస్యగా తయారైనది. సలహాలు ఎనుబులలో సుమారు సుమారు 2500 మంది దెలిగేటు కాంగ్రెసు మహాసభకు హాజరుకాగలరని రెడ్డిస్తున్నది.

మల్లేశ్వర్, సైదాబాద్ కాలనీలలో వేళాగా వున్న 400 భవనాలలో దెలిగేట్లకు వసతి కలిగించాలని సంకల్పించారు.

లెజిస్లేటర్ల హాస్టల్‌లో వందమందికుపైగా వేళాగా లభ్యం కాగలవని భావిస్తున్నారు.

నగరంలోని పెద్ద హోటళ్ళను కూడా దెలిగేట్ల వసతి నిమిత్తం గదులు వేళాగా వుంచవలసిందిగా ఆదేశించడం జరుగుతుంది.

అధికార ప్రముఖులు రాష్ట్ర మంత్రుల వద్ద అతథులుగా వుంటారు. వారికి ముఖ్యులకు లేక్‌వ్యూ, గ్రీన్‌లాండ్ గెస్టుహౌస్‌లలోను, రాజభవనాలలో వసతిని కల్పించడం జరుగుతుంది.

పర్యటక కమిటీ సమావేశాలు ఏ.ఐ.సి.సి. కేంద్ర కార్యాలయమైన గాంధీభవనాలో జరుగుతాయి. సర్వ సభ్య సమావేశం లాల్‌బహదూర్ స్టేడియంలో జరుగుతుంది.

లాల్‌బహదూర్ స్టేడియంలో 40 వేల మంది ఆసీనులు కావడానికి అవకాశమున్నది. మహాసభకు హాజరవడానికి వచ్చిన ప్రజలు గ్యాలరీలలో కూర్చొన వలసి వుంటుంది. ప్రేక్షకులు భోజనాన్ని వారు చెయ్యవలసిన ఏర్పాటులను చేస్తారు.

పోలీసు వర్గాల్లో హైదరాబాదుకు సమీపనంలోగల సెంబంగ్ 1948లో పోలీసు చర్య జరిగిన ప్రదేశాలలోని సర్దార్ పటేల్ ప్రదర్శనశాలను బహిరంగసభలో ప్రసంగించారు. తరువాత ప్రధానమంత్రి కూడా ఇదే స్థలంలో ప్రసంగించడం జరిగింది.

జనవరి నెలలో హైదరాబాద్‌లో శీతాకాలం వాతావరణం చాలా అస్థిరంగా వుంటుంది.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి రేపు ఢిల్లీ నుండి తిరిగివచ్చిన పిమ్మట సభ్యుల ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటుచేస్తారు.

హైదరాబాద్‌లో కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం 1884 లోను, ఏ.ఐ.సి.సి. సమావేశం 1953 లోను జరిగినవి.

నిజలింగప్ప సుదృఢవైఖరి

ప్రధాని ప్రశంస

న్యూఢిల్లీ, డిసెంబరు 21— కాసు సుదృఢ నిర్ణయాలు తీసుకోడానికి ప్రయత్నించడంలేదని, మిత్రులు తన నిర్ణయాలను మార్చుకోమని అర్థించడానికి రారని కాసు ఆశిస్తున్నట్లు కాంగ్రెసు అధ్యక్షుడు నిజలింగప్ప స్వీకరించమన్న శ్రీ ఎన్. నిజలింగప్ప వేదికపై అన్నారు.

ఇక్కడి మైసూరు భవనానికి ప్రారంభోత్సవం చేస్తూ ప్రధాని శ్రీమతి గాంధి "అవసరమైనప్పుడు సుదృఢ వైఖరిని అవలంబించే వ్యక్తి"గా తనను అభివర్ణించడాన్ని వ్యక్తపరిచి శ్రీ నిజలింగప్ప పై విధంగా అన్నారు.

ప్రధాని తనను సుదృఢ వైఖరిని అవలంబించవలసిందిగా కోరుతున్నట్లుగా శ్రీ నిజలింగప్ప దానికి అర్థం చేసుకున్నారు.

"మరి సుదృఢులు, నేను గతాన్ని గురించి మాట్లాడుతున్నాను" అని శ్రీమతి గాంధి అన్నారు.

అంతకు శ్రీ నిజలింగప్ప కాసు సుదృఢంగా వుండాలని అంటూ కాసు దాగా ఆలోచించిన మీదట తీసుకున్న నిర్ణయాన్ని మార్చుకోమని అడగడానికి మిత్రులు తన వద్దకు రావద్దు అని కోరాడు.

వాష్కనస్కి మృతి

గుండెమార్పిడి శస్త్రచికిత్స తరువాత 18 రోజులకు

కన్నుమూత

కేపటౌన్, డిసెంబర్ 21— దారుణాత్మకమైన గుండెమార్పిడి శస్త్రచికిత్స జరిపిన 18 రోజుల అనంతరం లూయీస్ వాష్కన్‌స్కి నేటి ఉదయం ముగిశారు.

శస్త్రచికిత్స జరిగినప్పటి నుంచి అత్యయోగం సరిగ్గా ఏర్పడలేదు అని ప్రసంగం ఎంతో ఆసక్తితో వినిపించింది.

పంచార్టీతో శ్రీమన్నారాయణ్ భేటీ

న్యూఢిల్లీ, డిసెంబరు 21— గుజరాత్ గవర్నరుగా నియమితులైన శ్రీ శ్రీమన్నారాయణ్ నిన్న ఉప ప్రధాన మంత్రి శ్రీ మురార్జీ దేశాయిని, హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్‌ను కలుసుకున్నారు.

రాత్రిపూట రాజ్యసభ సమావేశాలు

రెండు రోజులపాటు

న్యూఢిల్లీ, డిసెంబర్ 21— వచ్చే శుక్రవారాలలో రాజ్యసభ రాత్రి 7.00 గంటల నుంచి 10.00 గంటల వరకు సమావేశమవుతుంది.

రాజ్యసభ ఈ నెల 23 వ తేదీనవాయిదా పడుతుంది.

అధికార భాషా పరిపాలనకు, పరిపాలన వర్గాల కనీస విధి ఇతర అంశం పరిశీలనకు రాత్రిపూటకూడా ఈ సమావేశాలు జరగవలసిన అవసరం ఏర్పడినట్లు శ్రీ జె. ఎల్. పాత్రి తెలిపారు.

రాత్రి సమావేశాల సందర్భంలో సభ్యులకు పార్లమెంటు భవనంలో నేనిండు జరుగుతుంది.

మాధ్యమిక వాద తత్త్వశాస్త్రం

ప్రపంచాన్ని ప్రభావితం చేసినట్టు నాగార్జునసాగర్ వద్ద దలైలామా అభిభాషణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయవాడ, డిసెంబరు 21— బౌద్ధమతం, అందులో ముఖ్యంగా మాధ్యమిక వాద తత్త్వశాస్త్రం ప్రపంచాన్ని ప్రభావితం చేసినదని, దానిని ప్రతిపాదించిన నాగార్జున బౌద్ధుడు లోకాచార్యుడని, అయిన శాస్త్రజ్ఞుడని నమస్కరించి జిజ్ఞాసువులు వినీతులు కావలెనని నేటి ఉదయం దలైలామా నాగార్జున కొండవద్ద జరిగిన గోష్ఠిలో అభిభాషించారు.

నాగార్జున కొండపై ఆశ్రమాన్ని విరించడం అవసరమని, ఆ ఆశ్రమంలో విద్యా బుద్ధిస్మరణ, త్రిపిటక కార్యనిర్వాహణ, కర్మశాస్త్ర గోష్ఠులను నిర్వహించడం ఉచితమని దలైలామా సూచించారు.

ఎనిమిదిమంది కల బృందంతో నిన్న హైదరాబాద్‌నుంచి వచ్చిన దలైలామా నేటి మధ్యాహ్నం వరకు నాగార్జున సాగరాన్ను, నాగార్జున కొండను, మ్యూజియంను, అక్కడి ప్రాచీన శిథిలావశేషాలను, శిల్ప సంపదను, తైలవర్ణ చిత్రాలను ఎంతో ఆసక్తితో తిలకించి ముగ్ధులయారు.

కొండపై కల బుద్ధుని విగ్రహంవద్ద ఆయన సుమారు గంటసేపు తదేక దృష్టితో ప్రార్థన సల్పారు.

దలైలామా బృందానికి గుంటూరు, నల్గొండ జిల్లాల కలెక్టర్లు, చీఫ్ ఇంజినీరు శ్రీ ఎ. పి. రంగనాథస్వామి, స్థానిక జనసంఘం నాయకులు శ్రీ రామారావు ఇంజినీరు, అధికార, అనధికార ప్రముఖులు పెక్కుమంది స్వాగతం పలికి ఆయా ఎరినరాలను చూసి, వాటి విశిష్టతలను వివరించారు.

నాగార్జునాద్యుని తైలవర్ణ చిత్రాన్ని దలైలామా తదేకంగా తిలకించి, చిత్రంలో వున్న నాగార్జునాద్యుని చెవులకుగల కుండలాలగురించి కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు.

నాగార్జున కొండను సందర్శించిన పిదప దలైలామా ఎంతో ఉత్సాహంగా కనిపించారు. ఈ పర్యటన ఆయన మనసుకు సంతృప్తినిగలిగించినదని భావిస్తున్నారు.

దలైలామా తమ బృందంతోసహా నేటి మధ్యాహ్నం తిరిగి హైదరాబాద్ వెళ్ళారు.

శ్రీమతి ఇందిరా గాంధి

న్యూఢిల్లీ, డిసెంబర్ 21— ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అస్ట్రేలియా హైకమిషనర్ కార్యాలయానికి వెళ్ళి సంతాప గ్రంథంలో సంతకం చేశారు.

దుర్భిక్షంవలన 56 లక్షల ఎకరాలలో పంటకు దెబ్బ

పంద కోట్ల మేరకు నష్టం వుండవచ్చునని రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు వివరణ

("ఆంధ్రజ్యోతి" వార్తావిధి)

హైదరాబాద్, డిసెంబర్ 21—

రాష్ట్రంలో దాదాపు సగభాగం దుర్భిక్షానికి గురైనదని, దాని వలన పంద కోట్ల రూపాయల ఆహారధాన్యాల పంట దెబ్బ తిన్నదని రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు నేడు వెల్లడించారు.

శ్రీ వి. బి. రాజు నేడు ఢిల్లీనుంచి ఇక్కడకు తిరిగి వచ్చారు. ఆయన పత్రికల వారితో మాట్లాడుతూ 56 లక్షల ఎకరాల పంట దెబ్బతిన్నదని, దాదాపు 5,000 గ్రామాలు దుర్భిక్షానికి గురైనవని అన్నారు.

అయితే రాష్ట్రంలో ఆహారధాన్యాల కొరత వుండబోదని అన్నారు. ప్రతిసంవత్సరం కొరతకు గురయ్యే ప్రాంతాలలో మాత్రం లోటు అడేవరిస్థితి వుండవచ్చునని ఆయన అన్నారు.

శ్రీ వి. బి. రాజు కేంద్ర ఆహార మంత్రి తోను, ఉప ప్రధానితోను సంప్రతింపులు జరిపారు. శ్రీ రాజు కేంద్ర సహాయాన్ని అర్థించారు. ఈ నెల 5000 టన్నులమీలోను, వచ్చేనెల 8,000 టన్నులమీలోను సప్లయి చేయడానికి కేంద్రం సమ్మతించింది.

రాష్ట్రంలో జనానికి గురైన ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాన్ని కేంద్రం స్వీకరించాలని శ్రీ వి. బి. రాజు సూచించారు.

శ్రీ వి. బి. రాజు రాష్ట్రంలోని 19 పంచదార ఫ్యాక్టరీల ప్రతినిధులతో సంప్రతింపులు జరిపారు. స్వేచ్ఛగా పంచదార విక్రయం విషయంలో ఆమోదయోగ్యమైన రేటుకు విక్రయం చేయడం గురించి చర్చించారు.

మొత్తం రాష్ట్రానికి సుమారు 7700 టన్నుల పంచదార కోటా వున్నదని, దానిలో 4700 టన్నుల మాత్రం కంట్రోల్ ధరకు కేంద్రం సప్లయి చేస్తున్నదని ఆయన తెలిపారు. మిగిలిన దానిని అందరికి ఆమోదయోగ్యమైన రేటుకు అమ్మడం చేయవలసి వుంటుంది.

స్టీల్‌షీట్స్ పంపిణీ విషయమై ఫిర్యాదులు

తమకు అందలేదని లోకసభలో మంత్రి రఘురామయ్య వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 21— విదేశాల నుంచి సరాసరి (క్రమషిట్స్ దిగుమతి చేసుకొన్న విదేశ మారక కంపెనీలు భాగస్వామ్యాలు చేస్తున్నవని, చిన్న తరహా పరిశ్రమల వారికి కాకుండా, తమ "అభిమానులకు" ఈ షీట్స్ కేటాయించారని నేడు లోకసభలో పత్రికలు ఫిర్యాదు చేశారు.

స్టీల్ షీట్స్ "దుర్వినియోగం" గురించి తమ మంత్రిత్వ శాఖకు ఎటి ఫిర్యాదు రాలేదని పెట్రోలియం, రసాయనికాల స్టేట్ మంత్రి శ్రీ కె. రఘురామయ్య తెలియజేశారు.

అయితే, పత్రికలు అవసరమైన సమాచారాన్ని అందజేస్తే, శాఖ ఈ విషయమై పరిశీలించగలదని ఆయన చెప్పారు.

స్టీల్‌షీట్స్ పంపిణీ నుంచి చిన్న తరహా పరిశ్రమలను మినహాయించడమైనదని పెట్రోలియం, రసాయనికాల మంత్రిత్వ శాఖ విదేశ పెట్రోలీ కంపెనీలను అడగాలని శ్రీ ఎస్. కె. తప్పరియా చేసిన సూచనకు మంత్రి సమ్మతించారు.

శ్రీ సురేంద్రనాథ్, శ్రీ సురేంద్రకుండు, శ్రీ డి. సి. శర్మ, శ్రీ లక్కప్ప, విదేశ పెట్రోలీ కంపెనీలు "దుర్వినియోగం" చేస్తున్నవని ఆరోపణ చేశారు.

స్టీల్ షీట్స్ కేటాయింపు విషయంలో సిఫారసులు చేయడంలో మంత్రి వర్గాల మధ్య వుంటే కర్మిస్థానాన్ని తన మంత్రిత్వ శాఖ ఉంచుతుందని శ్రీ రఘురామయ్య అంగీకరించలేదు.

టారిఫ్ బిలుకు లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు 21— లోకసభ నేడు ఇండియా టారిఫ్ (సవరణ) బిల్లును ఆమోదించింది.

ఆటో మొబైల్, రంగుల పరిశ్రమలకు టారిఫ్ బిల్లులో రక్షణ కల్పించబడింది.

కలకత్తాలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో బైంబాంబు ప్రేలుడు

అది బహుశా చైనాలో తయారైనదని కావచ్చునని అధికార ప్రతినిధి వివరణ

కలకత్తా, డిసెంబర్ 21—

దేశంలో తయారైనదని భావించబడుతున్న ప్రేలుడు శక్తిగల ఒక "బైంబాంబు" పెద్ద శబ్దంతో ప్రేలిన సంఘటనలో నేడు లాలాబజార్‌లోని పోలీసు ప్రధాన కార్యాలయంలో లిఫ్ట్ ధ్వంసమైంది.

ఆగి వున్న లిఫ్ట్‌లో ఈ బాంబును పెట్టారు. బెంగాల్ ప్రభుత్వ అధికార ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

ఈ సంఘటనలో పోలీసు కమిషనర్, డిప్యూటీ కమిషనర్, సెక్రటరీ కార్యాలయాలు వున్నవి.

ఇది తప్పకుండా పైమోబాంబు అని, ఇండియాలో తయారు అయినది కాదని ఆ ప్రతినిధి తెలియజేశారు.

బాంబుకు చెందిన పగిలిన ముక్కలపైగల గుర్తులు పరీక్షలకు చెందినవని, చైనా గుర్తులవలె అవి కనబడుతున్నవని, అయితే నిపుణులు మొత్తం విషయాన్ని పరిశీలించే వరకు తాము ఏమీ చెప్పజాలమని కూడా ఆ ప్రతినిధి అన్నారు.

ప్రేలుడు సంభవించిన వెంటనే హోం కార్యదర్శి శ్రీ ఎస్. బి. దేవ్ ఆ ప్రాంతానికి వచ్చి చూశారు. ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్ కూడా ఈ విషయాన్ని తెలియజేశారు.

విన్న కొత్త పెక్రటేరియట్ వద్ద, పోలీసు కార్యాలయానికి సమీపాన ఈ రెండు ప్రేలుడు సంఘటనలపై విచారణ జరుపుతున్నట్లు ఈ రెండింటి మధ్య సంబంధమున్నదీలేదీ తెలుసుకొంటామని ఆ ప్రతినిధి చెప్పారు.

పోలీసులచే 11 రౌండ్లు కాల్పులు

కలకత్తా, డిసెంబర్ 21— నేటి సాయంత్రం ఎస్ప్లనేడ్ వద్దగల స్ట్రీట్ ఇన్సు గూండాలపై దాడి చేసిన గుంపునుచెదరగొట్టడ

(మిగతా 3 వ పేజీలో

బేసిక్ విద్యా విధానం

రాష్ట్రపతి వివరణ

త్రివేంద్రం, డిసెంబర్ 21— బేసిక్ విద్యావిధానాన్ని అమలు జరిపి దాని మంచి చెడు విషయం పరిశీలించాలని రాష్ట్రపతి డాక్టర్ జాకిర్‌హుసేన్ నేడు సూచించారు.

కేరళ ఉపాధ్యాయుల కళిక సంస్థలలో ఎలిచేసి సిబ్బంది సమక్షం రాష్ట్రపతి ప్రాంగణంలోని వం చేస్తూ ఇస్తారు గాని మరొకవస్తువు గాని మన దేశం బేసిక్ విద్యా విధానాన్ని అమలు జరపవలసి వుంటుందని అన్నారు.

ప్రస్తుత విద్యావిధానం తీసివేయడానికి దూరమైనదని అయిన అన్నారు.

లక్షిత మందిని విద్యావంతులను చేయవలసి వుంది. అందుచేత బేసిక్ విద్యా విధానం అందరు తగినదని అయిన వివరించారు.

1967 డిసెంబర్ 22 శుక్రవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
మార్గశిర బహుళ షష్ఠి
షష్ఠి: తెల్ల 8.46 మధ్య: రా॥ 6.13
వర్జ్యం: ఉ॥ 6.30 నుంచి 8.04 వరకు
,, రా॥ 1.54 ,, ..28 ,,

1967 డిసెంబర్ 23 శనివారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
మార్గశిర బహుళ సప్తమి
సప్తమి: రా॥ 2.03 వ్యా: పా॥ 5.17
వర్జ్యం: రా॥ 12.07 నుంచి 1.33 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

హిందీ వ్యతిరేకాందోళన

హిందీ రాష్ట్రాలలో భాషాగ్ని జ్వాలలు ఇంకా చల్లారలేదు. ఇంతలో తమిళనాడులో అంటుకుంది.

అల్లర్లు చేయడంలో హిందీ వారికి తాము తీసిపోమని మద్రాసు రాష్ట్రం విద్యార్థులు నిరూపిస్తున్నారు. ఇది ఎంతైనా విచారింపదగిన విషయం.

మద్రాసు నగరంలో మంగళవారంనాడు కాలేజీల విద్యార్థులు కాసులు మానివేసి, పరీక్షలను వదిలిపెట్ట ఊరేగింపులు లేవదీశారు. హిందీ వ్యతిరేక నినాదాలు చేశారు. కనబడిన హిందీ సైనబోర్డులన్నిటిపై తారుపూయడమో, ధ్వంసం చేయడమో సాగించారు. ప్రధాని ఇందిరాగాంధీ గర్దిబొమ్మలను దహనం చేశారు. వారి భయంవల్ల నగరంలో హిందీ సినిమాల ప్రదర్శనలు నిలుపుదల విధించి వేయవలసి వచ్చింది. తమిళనాడులో మిగిలిన ప్రదేశాలలో కూడా తక్కువ అల్లర్లు జరగలేదు.

విద్యార్థులు చేసిన నినాదాలు, ఇంగ్లీషు ఒక్కటే కావాలని కోరుతున్నట్లు వ్యక్తమవుతున్నది. ఇది సరిగా ఉత్తర రాష్ట్రాల వారు కోరుతున్నదానికి విరుద్ధం

అయితే, ఈ రెండు విరుద్ధ వాదాలకు మధ్య సమన్వయం లేదా? ఆ రెండింటిని ఏకకాలంలో యథాతథంగా ఆమోదించాలంటే దేశం హిందీ ప్రాంతంగా, హిందీయేతర ప్రాంతంగా చీలక తప్పదు. ఈ దురదృష్టకర పరిణామం సంగతిని అటు హిందీ రాష్ట్రంవారు గాని, హిందీయేతరులుగాని ఎందుకు ఆలోచించడం లేదు?

హిందీని తమపై రుద్దరాదని కదా హిందీయేతరులు కోరుతున్నారు? అయినప్పుడు ఇంగ్లీషును తమపై రుద్దరాదని కోరుతున్న హిందీ వారి కోర్కెను కూడా మనం మన్నించడం సబబు కాదా? ఈ కారణం చేతనే హిందీ, ఇంగ్లీషులను రెండింటిని అధికార భాషలుగా చేయడం, హిందీయేతర రాష్ట్రాలన్నీ కోరే వరకు ఇంగ్లీషును కొనసాగించడానికి బిల్లును రూపొందించడం జరిగింది. దీన్ని మన్నించడం హిందీవారికి, హిందీ యేతరులకు కూడా ధర్మం కాదా?

అయితే, మొదట రూపొందించిన బిలుకు ప్రభుత్వం కొన్ని సవరణలను ఆమోదించడం జరిగింది ఇది నిజంగా దురదృష్టం. హిందీ రాష్ట్రాలవారి ఒత్తిడికి లొంగిపోవడంవల్లనే కేంద్ర ప్రభుత్వం ఆ సవరణలను అంగీకరించిందని చెప్పక తప్పదు. ఇందులో కేంద్రం తన దౌర్బల్యాన్ని తానే బయటపెట్టుకున్నది. ఇప్పుడు దక్షిణ రాష్ట్రాలవారు, ముఖ్యంగా తమిళనాడువారు ఆందోళన ప్రారంభించారు. దీన్ని కేంద్రం ఏ విధంగా ఎదుర్కొంటుంది? హిందీ రాష్ట్రాలవారే తనకు సన్నిహితులుగా, తదితరులు కానివారుగా వ్యవహరిస్తుందా?

అదృష్టవశాత్తు ఒక ఆశాకిరణం గోచరిస్తున్నది. హిందీ ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వాలు సయితం ఇంగ్లీషు వ్యతిరేకాందోళనను పరోక్షంగానో, ప్రత్యక్షంగానో ప్రోత్సహించాయి. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఇద్దరు మంత్రులు స్వయంగా శాసనోల్లంఘనకు పాల్పడ్డారు.

తమిళనాడులో అలా కాదు అధికార భాషల బిల్లుకు చేర్చిన సవరణలను డి.ఎం.కె. ప్రభుత్వం వ్యతిరేకిస్తూనే వుంది. కాని, తన వ్యతిరేకతను అది శాంతియుతంగానే వ్యక్తం చేయదలచుకున్నది. అల్లర్లకు పాల్పడిన విద్యార్థులను తిరిగి కాసులకు హాజరు కావలసిందిగా ఇద్దరు మద్రాసు మంత్రులు విజ్ఞప్తి చేశారు. హిందీ వ్యతిరేక ప్రదర్శనలను నిలిపివేయాలని ఉద్బోధించారు. అధికార భాషల బిల్లులో హిందీయేతరులకు న్యాయం కలిగించే మార్పులకు తాము ప్రయత్నాలను కొనసాగించగలమని హామీ ఇచ్చారు. ఇది చాలా వివేకవంతమైన వైఖరి.

కాని, ఇదే సమయంలో హిందీ రాష్ట్రాల నాయకులపై కూడా మహత్తరమైన బాధ్యత వుంది. అల్లరు చేయడం, చేయించడం తమ కొక్కరికే చేతనైన విద్య కాదు. కేవలం తమ వాదాన్నే దేశమంతటిపై రుద్దవలెనన్న మూర్ఖత్వాన్ని వారు త్యజించాలి. హిందీని అధికార భాష చేయడంలో తమకు సామ్రాజ్యవాద దృక్పథం లేదని ఇంకా వారు నిరూపించుకోవలసే వుంది. తమ హిందీ దురభిమానం వల్ల వారు హిందీయేతరులకు హిందీ పట్ల గౌరవం కలిగించలేకపోవడం సరికదా, తీవ్ర ప్రాతికూల్యానికి కారకులయ్యారు. దీన్ని తొలగించడానికి వారు ఇకనైనా చిత్తశుద్ధితో ప్రయత్నించవలసి వుంది. లేకపోతే, ఏ హిందీని అనుసంధాన భాష కావాలని తాము కోరుతున్నారో ఆ హిందీ విచ్ఛిన్నకర సాధనం కాకతప్పదు.

ఉపాధ్యాయుల జీతాలు

ఆసలే దాలీచాలని జీతాలు. దానికితోడు వాటినైనా సకాలంలో చెల్లించకపోతే ఉపాధ్యాయు లేమైపోవాలి?

నూటికి పదిపంతుల పొదుపు పేరుతో రిట్రెంచ్‌మెంటు ప్రతిపాదన వచ్చింది. దీన్ని ఉపాధ్యాయ సంఘాలు, వారి ప్రతినిధులు తీవ్రంగా వ్యతిరేకించడంతో ప్రభుత్వం ఆ ప్రతిపాదనను విరమించుకున్నట్లు హామీ ఇచ్చింది.

అయితే, నూటికి పదిపంతుల పొదుపు ప్రతిపాదనను విరమించక పోవడంవల ఉపాధ్యాయవరం పెక్కు ఇబ్బందులకు లోనుకావలసి వచ్చింది. నమితులు, పరిష్తులు మొదలైనవాటి క్రింది పాఠశాలలకు సకాలంలో గ్రాంట్లను మంజూరు చేయకపోవడంతో నిధులు లేక ఉపాధ్యాయులకు జీతాలు కొంతకాలంగా ముట్టడం లేదు. కొన్నిచోట్ల ఆరునెలలుగా జీతాలు అందని సందర్భాలు కూడా వున్నట్టు ఫిర్యాదులు వచ్చాయి.

ప్రభుత్వ వ్యయంలో పొదుపు చేయడం అవసరమే. కాని, ఆ పొదుపు పేద వర్గాల కడుపు కొట్టే విధంగా వుండరాదు. ప్రభుత్వ శాఖలలో ఎక్కడెక్కడ దుబారా జరుగుతున్నదో, అనవసర వ్యయాన్ని తగ్గించడానికి మార్గాలేమిటో జాగ్రత్తగా పరిశీలించిన పిమ్మటే పొదుపు చర్యలు గైకొనాలి. ఈ సమస్యను లోతుగా ఆలోచించక పోవడం వల్లనే ఉపాధ్యాయులవంటి పేదవర్గాన్ని ఇటీవల నానా ఇబ్బందులపాలు చేయడం జరిగింది.

ఇప్పుడు పొదుపు సంగతి ఎలావున్నా, స్థానిక సంస్థల పాఠశాలలకు టీచింగ్ గ్రాంట్ల లో కోతను పునరుద్ధరించడానికి ప్రభుత్వం నిశ్చయించినటు తెలుస్తున్నది. సుమారు మూడుకోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయడానికి ప్రభుత్వం ఉత్తర్వు చేసినదట. ఇది సంతోషించదగ్గ చర్య.

అన్ని ప్రభుత్వ శాఖలలోకి విద్యాశాఖ తన మనస్సు తనకే తెలియదన్నటుగా ప్రవర్తిస్తున్నది. తొందరపడి ఏవో మార్పులు చేయడం, దానికి వ్యతిరేకత రాగానే తిరిగి ఉపసంహరించుకొనడం దానికి పరిపాటిగా వుంది. విద్యారంగం పురోగతికిగాని, సమర్థతకుగాని ఇటి అనిశ్చిత, సందిగ్ధ వైఖరి ఎంతమాత్రం తోడ్పడదు.

సగం పరిపాలన

"ఏమా ఆఫీసులో ఎందరు పని చేస్తున్నారు?" అని ఒకాయన ఒక కంపెనీ యజమానిని అడిగాడట.

"సగం మంది" అని యజమాని సమాధానమిచ్చాడట.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ మొన్న ఒక బహిరంగ సభలో చెప్పిన దాన్ని బట్టి బీహార్ సెక్రటేరియట్‌లో కూడా సగం మందే పనిచేస్తున్నారట. మిగతా సగం మందికూడా రోజులో సగంలో సగం పనైనా చేయడం లేదట. ఈ సంగతిని బీహార్ యునైటెడ్ ఫ్రంట్‌కు చెందిన ఒక మంత్రి స్వయంగా శ్రీ జయప్రకాశ్‌కు చెప్పడంవల్ల నిజమే అయి వుండాలి.

"అయితే మరి రాష్ట్ర పరిపాలన ఏమైపోతున్నటు?" అని ఎవరైనా ప్రశ్నించవచ్చు. ఏమైపోతుంది? కడచిన ఎన్నికల తర్వాత దేశంలో సగం కాంగ్రెసు ప్రభుత్వాల క్రిందికి, సగం కాంగ్రెసేతర ప్రభుత్వాల క్రిందికి పోయిందికదా? మొదట పేర్కొన్న ఛలోక్తి ప్రకారం కాంగ్రెసు ప్రభుత్వాలు సగం పరిపాలిస్తున్నాయి. కాంగ్రెసేతర ప్రభుత్వాలు సగం పరిపాలిస్తున్నాయి. అంతే.

మావో పోస్టర్ల వెనుక గూఢార్థం

నవంబర్ రెండవ వారంలో ఒక ఊరేగింపు జరిగింది. క్రిక్కిరిసిన నగర వీధులలో దాదాపు అంతా యువకులవలె కనిపించే జనం బిలువెత్తు మావో పేటుంగ్ బొమ్మను ఎత్తుకొని ముందు నడుస్తున్నబృందం వెనుక నాలిన్, లెనిన్ బొమ్మలు నడుస్తున్నాయి. "మావో పేటుంగ్ చిరంజీవి కావాలి" "విప్లవ వందనం" "ఇకత్కే... ఇప్పుడే విప్లవాన్ని సృష్టిస్తాం" అని గొంతులు చించుకొని అరచేముందు వరసవారి గొంతులకు వెనుకవారు సమాధానం చెబుతూ పిడికిలి బిగించి కేకలు వేస్తున్నారు.

వరుసగా ఒకటిన్నర సంవత్సరాల నుంచి బిలువెత్తు మావో పేటుంగ్ బొమ్మను పీకింగ్‌లో ఊరేగిస్తున్నారు. ఏ గోడను చూసినా మావో పేటుంగ్ మాట్లు వినిపించే పోస్టరతో నిండివుంటున్నాయి. కాని, ఈ ఊరేగింపు పీకింగ్‌లో కాదు. లేక ఏదో ఒక చైనా నగరంలో కాదు. "భారతదేశంలో ప్రధాన నగరమైన కలకత్తా నడివీధులలో నడచింది ఊరేగింపు. భారతదేశంపై దండయాత్ర చేసి, దేశంలో చిచ్చుపెట్టడానికి అహర్నిశలు ప్రయత్నిస్తున్న చైనా నియంత మావో పేటుంగ్ బొమ్మలను ఊరేగించి అతనికి జేజేలు కొట్టేటంతటి సాహసం శాంతియులలో కొందరికైనా కలగడం నిగ్రహపడవలసిన సంగతి" అంటున్నది "హిందూస్థాన్ స్టాండర్డ్" పత్రిక.

అలా సాగిన ఊరేగింపు "పోర్టు నిలియంస్ హెడ్ క్వార్టర్స్" వద్ద పైదానంలో ఆగి బహిరంగ సభ జరిపారు. హిమగిరి పరిహద్దులలో మోహరించివున్న చైనా సేనలపై కాపులాగా వున్న భారతదేశ ఊహాన్య సైనిక కేంద్రానికి "పోర్టు బిలియంస్ హెడ్ క్వార్టర్స్" దానికి ఎదురుగా జరిగిన సభలో "భారతదేశ విముక్తికి ఇంకెన్నో రోజులు పట్టదు. మానవ జాతి విముక్తికి మహోన్నత సమరం సాగిస్తున్న చైనా ఎర్ర సైనికులు హామలయ శిఖరాలలో మకాంవేసి వున్నారు. భారత సైనికులారా! మీరు శ్రామిక కుటుంబానికి చెందినవారు. ఎందుకీ దాసిన జీవితం"— అని వున్యాసకులు వుద్ఘాటించారు.

మరునాటి ఉదయం అతివాద కమ్యూనిస్టుపార్టీ "ఈ సభతో తమకు సంబంధం లేదు" అని ప్రకటించింది. ఇంతలో ఎవరో ప్రముఖులు "సర్వల్ జరి రైతు పోరాట సహాయ సమితి" పేరుతో అతివాద కమ్యూనిస్టులలో తీవ్ర అతివాదులు అధికారక పత్ర కలకత్తాలో జరిగింది. దీనికి దేశం మొత్తంనుంచి ప్రతినిధులు వచ్చినట్లు ప్రకటించారు. కొన్ని రాష్ట్రాల ప్రముఖులు సభలో ఉపన్యసించారు కూడా. "అధికారం కోసం కాంగ్రెసు వ్యతిరేకత ఒక విధానంగా పెట్టుకొన్నవారికో కనని మిశ్రమ మంత్రి వర్గాలలో కమ్యూనిస్టులు చేరడం నివన పిడ్రోహం మిశ్రమ మంత్రివర్గంలో చేరిన అతివాద కమ్యూనిస్టులు బెంగాలులో శ్రామిక విప్లవానికి అడ్డంకి అయినారు. మావ్ సేటుంగ్ సూత్రాల ప్రకారం అధికారం తుపాకి గొట్టంనుంచి వచ్చినట్టుంది. పల్లెల నుంచి విప్లవాన్ని ప్రారంభించి, పట్టణాలు పాదీనం చేసుకోవాలి, సాయుధ తిరుగుబాటు తప్ప ఇంకెవ్వరికి శ్రామిక వర్గ నియంతృత్వాన్ని సాధించలేదు" అనే అనేక అతివాదుల అభిప్రాయం. కలకత్తాలో వేకాదు తిరువనంతపురం, విశాఖపట్నం లలో కూడా మావోసేటుంగ్ సూత్రాలు పెల్లుబించే పోస్టర్లు గోడలపై కనిపిస్తున్నాయి. ఇదంతా చూస్తుంటే అతివాద కమ్యూనిస్టు పార్టీలో అంతర్గత సంఘర్షణ జరుగుతున్నదని. దీని పలితంగా మూడవ కమ్యూనిస్టు పార్టీ పుట్టినంత పనైనవి భావించేవారు లేకపోలేదు. అన్ని ప్రాంతాలలో అధికారాన్ని చవిచూశారు కావున అతివాద కమ్యూనిస్టులలో కూడా అంతర్గత కుమ్ములాటలు బయలు దేరినవంటాయి. ఏది కారణమైనా ఈ అంతర్గత కుమ్ములాటలో రాజకీయ పైరుధ్యాలు గర్భితమై వుండడం కాదనలేము. అతివాద కమ్యూనిస్టు పార్టీ విడుపులచేస్తున్న సర్క్యులర్లు, సర్కులర్లు మరా నడుపుతున్న రహస్య సభలు పరిశీలిస్తే దీని అంతఃకలహం ఈ వాటిది మాత్రం కాదనేది స్పష్టం.

బెంగాల్ అతివాదపార్టీ కార్యదర్శి శ్రీ ప్రమోద్ దాసీగుప్త తమ పిడ్రాంత పత్రిక అయిన "దేశ హితైషి" పూజా సంచికలో ఒక వ్యాసంవ్రాశారు. ఈ వ్యాసం అత్యవసరముంది అయిన తొడ్పు యూనిట్ పెళ్ళడం, అత్యయిన తర్వాతి ఇందులో ప్రమాదకరమైన సమాదారం వున్నదని. ఇది శత్రువులకు లభించడం మంచిది కాదని కమిటీ దీన్ని అనుపేసింది. ఈ వ్యాసంలో బయటపడిన సమాదారం ప్రకారం 1962 నవంబరులో చైనా దండయాత్ర నాటికి బెంగాలులో "విప్లవ సమితి" అనే పేరుతో కమ్యూనిస్టు పార్టీలో రహస్య ముఠాగా పనిచేయడం ప్రారంభించారు.

ఈ ముఠా "చైనా అనే ఒక రహస్య పత్రికను నడుపుతున్నది. ఈ ముఠా నాయకులు మునిలర్ రాయ్ చౌదురి, పరోడ్ దత్, దారుముజుందార్, పరిమళదాసి గుప్తా, లతీప్, అమూల్యసేన్, సుధీర్ భట్టాచార్య మొదలైనవారు 1966నాటికి ఊహాతీత చైనాతో సంబంధం కలిగి పార్టీలో అంతర్గతంగా పోటీ పార్టీని నిర్మించారు. ఇంతే కాదు. కలకత్తాలో అతివాద, మితవాద కమ్యూనిస్టు పార్టీ సభ్యులు చేసే సమాదారాన్ని బట్టి "ఈ ముఠా రహస్య కేంద్రాలను ఏర్పరచుకొనిలేగిందని అనేక రహస్య కరపత్రాలు. పత్రికలు, రహస్యంగా వెలువడుతున్నవని. చైనా నుంచి ఆయుధాలు దిగుమతి చేసుకో గలిగాంని, అస్సాం, త్రిపుర, మణిపూరీ, బెంగాలీలలో రహస్య ఆయుధ కేంద్రాలు వున్నవని, టిబెట్టులో కొంతమందికి గెరిల్లా అర్పిడు ఇస్తున్నట్టు చెబుతున్నారు. ఈ వివరాలను పి. టి. ఐ. పత్రిక "ఇండియా" 28.11.67 సంచికలో కూడా వ్రాసింది.

బెంగాలు అతివాద పార్టీలో బలంగా వున్న ఈ బృందం ఇప్పుడు అన్ని రాష్ట్రాలలోను సంబంధాలు పట్టుకొనిలేగిందని. బెంగాలు తర్వాత కేరళ, బీహార్, ఉత్తరప్రదేశ్‌లలో కమిటీలు ఏర్పరచినట్టు. ఏ క్షణంలోనైనా రహస్యంగా వెళ్ళి మావ్ సేటుంగ్ సంహాలను అనుసరణలో పెట్టడానికి లగిన రహస్య పార్టీని నిర్మించుకొన్నారని విషయజ్ఞులు ఊహిస్తున్నారు. నవంబరులో కలకత్తాలో జరిగిన సమావేశంలో ఒక రహస్య నిర్ణయం ఈ బృందం చేసుకున్నట్టు స్పష్టమౌతున్నది. దూర్జటి పార్టీలైన వామ పక్షాల వాళ్లతో కమ్యూనిస్టులు కలిసి ఏర్పరచే మిశ్రమ మంత్రివర్గాలు పడిపోతున్నాయని. ఆ విధంగా తమ వాదనకు ప్రజల విజయమని కమ్యూనిస్టు పార్టీలో అధిక సంఖ్యాకులు అయిన పోరాటమార్గం ఒకటే సరియైనదనే తమ వాదాలు రాకతప్పదని భావిస్తున్నట్టు స్పష్టమౌతుంది.

బెంగాలీ అతివాద కమ్యూనిస్టు మంత్రి శ్రీ హరికిషన్ కోనార్ రహస్యంగా పీకింగ్ వెళ్ళివచ్చిన ప్రముఖుడని, అతివాద పార్టీ నిర్మాణంలో ప్రముఖుడని ప్రతీతి. కాని, మంత్రికాగానే "సర్వలీ జరి ఎస్పరకాలు... కాఫీహౌసులు విప్లవకారులు" అన్నాడట. మంత్రిపదవి పోగానే కలకత్తా గోడలపైన కనపడిన పోస్టర్లలో "కోనార్! ఇప్పుడు తెలిసిందా? ఎవరు కాఫీ హౌసు విప్లవకారులో?" అని హేళన చేశాయి. కాని ఇప్పుడాయన 'బెంగాలును ఇండోనేసియా మాత్రం కానివ్వము. ఇది నియంత్రణను చెయ్యాలోస్తున్నాం" అని బహిరంగంగానే ప్రకటిస్తున్నాడు. పార్టీలోనే అంతర్గతంగా నడిపే ఈ విప్లవ సమితి సభ్యులను తెలిపే పార్టీ సంచిక తీసివెయ్యాలి పోవడానికి కారణం అతివాద పార్టీ నాయకత్వంలోనే బలపడిన వరం రాజకీయంగానే ప్రతిపాదిస్తున్నారని. నేటి రాజకీయ పరిస్థితుల దృష్ట్యా తీవ్ర అతివాదుల అభిప్రాయాలు పరిణమిస్తే ఏవే వాదు పార్టీలో అధికంగా వున్నారని తెలుస్తున్నది.

అతివాద కమ్యూనిస్టు పార్టీలో తలమే తిన ఈ మచలాటికి మూలం అమెరికన్ కేంద్ర గూఢచారిశాఖ అనే ప్రచారం కూడా వారి పత్రికలలోనే పాగుపున్నది. గతంలో ప్రతివాదానికి కారణం కమ్యూనిస్టు పెనుభూతం అని పెట్టబడినదారులు ఎలా అయితే బాబోయేవారో, ఇప్పుడు రష్యా నుంచి కలకత్తా వరకు కమ్యూనిస్టులకు అమెరికన్ గూఢచారి శాఖ పెనుభూతమై తయారవుతున్నట్టున్నది. అతివాద కమ్యూనిస్టులలో చెలరేగిన కలహానికి వెనుక (సి ఐ ఏ) అమెరికన్ గూఢచారులున్నారని చెబుతున్నారు.

"కేరళలో మావ్ సేటుంగ్ పోస్టర్ల వెనుక అమెరికన్ గూఢచారులు తిరిగి ఎలా చేస్తగలరు? అని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ అంటే విజయవాడలో కనిపించిన పోస్టర్ల వెనుక కూడా ఏజెంట్లు, విదేశ గూఢచారులు వుండవచ్చు" అని అతివాదులు అంటున్నారు. అంటే అమెరికన్ గూఢచారులు కమ్యూనిస్టుపార్టీలో ఎలా చేరింది దానిని విధ్వంస చర్యలకు ప్రోత్సహించి, నాశనం చేయడానికి చేసే ఎన్నాగమని చెప్పడానికి ప్రయత్నించడం జరుగుతున్నది. కాని, దేశంలో బహిరంగంగానే వెలువడుతున్న కమ్యూనిస్టు వ్యతికలు, వారి వాస్తవంలో వారి రాజకీయ విధానమేమిటో స్పష్టంగానే గ్రహించవచ్చు. సర్వలీ మంచి మోవ్‌లవరకు వారు బలపడుతున్నారు. ఇందియాను నియంత్రాం చేయవలసినదని నిత్యం ఉద్బోధిస్తూనే వున్నారు. భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమం అతి నీచమ వరికుకు గురి అవుతున్నది. భారతదేశ కమ్యూనిస్టుల్లో దాని కార్యక్రమంపైన చైనా రేడియో, పత్రికలు సాగిస్తున్న నిత్య వదారాన్ని చిరిలో అంతర్గతంగా జరుగుతున్న సంఘర్షణను తోడించి మానే మరొక కమ్యూనిస్టుపార్టీ తలయెత్తిన ఆశ్చర్యం లేదు.

—జి. సి. కె.

వాల్కాట్‌కు రెండు సంవత్సరాల కఠినశిక్ష

బొంబాయి అడిషనల్ చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ తీర్పు

బొంబాయి, డిసెంబర్ 21 — ఇండియాకు దొంగతనంగా బంగారాన్ని చేరవేయడంతోపాటు తమపై మోపబడిన అనేక ఆరోపణలకు సంబంధించి గతంలో పోయినాం తాము నిర్దోషులమని వాదించిన డానియేల్ వాల్కాట్ (అమెరికన్), జె. సి. దాండీ (ఫ్రాన్స్) లకు బైలుకిక్ విధిస్తూ అడిషనల్ చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ శ్రీ ఎం. ఎం. ధ్రువీ తీర్పుచెప్పారు.

వీరిపై మోపబడిన ఇతర ఆరోపణలలో పోర్టరీ, ఫోరీయుల శత్రుం, కస్టమ్స్ చట్టాన్ని ఉల్లంఘించడం వున్నాయి. మొదటి నేరానికి సంబంధించి (అంగారం దొంగరవాణా) వారిద్దరికి చెరిరెండు సంవత్సరాలు కఠిన శిక్ష విధించబడింది. వాల్కాట్‌పై ఆరోపించబడిన మరొక ఆరు నేరాలకు సంబంధించి అటి సంఘటనలను పేర్కొన్న వలసిందిగాను, దోషిగా చెయవలసిందిగాను కోరాడు. సత్యుడు చేసే ఆరోపణలు యదార్థాలని తేలే పక్షంలో సరి విధించే శిక్షను స్వీకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. కేంద్రం వహించే ఇష్టపడే ఎట్టి వివక్షత లేదని ఆయన అన్నారు.

వరదేవ్ రేవు అభివృద్ధికై ఒరిస్సా ప్రభుత్వం ఖర్చుచేసిన డబ్బును కేంద్రం తిరిగి చెల్లించేది లేదని ఆర్థిక మంత్రి అన్నారు. ఒరిస్సా ప్రభుత్వం ఆ రేవును పూర్తి చేయలేకపోయింది. కావున అయిన ఖర్చు చెల్లించని వరకుపైననే కేంద్రం ఆ ప్రాజెక్టును చేపట్టిందని ఆయన వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వాల ప్రణాళికా కార్యక్రమాలకై కేంద్రం ఇచ్చే సహాయం ప్లానింగ్ కమిషన్ నిర్దేశించే కేటాయింపు

"కాంగ్రెసేతర రాష్ట్రాలకు సహాయంలో వివక్షలేదు"

-శ్రీ మురార్జీదేశాయ్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 21—

ఆర్థిక సహాయాన్ని ఇచ్చే విషయంలోను, ఇతరవిషయాలలోను కేంద్ర ప్రభుత్వం కాంగ్రెసేతర ప్రభుత్వాలుగల రాష్ట్రాల పట్ల వివక్షతను చూపుతున్నదనే ఆరోపణలను నేడు లోకసభలో ఉపప్రధాని, ఆర్థికమంత్రి శ్రీ మురార్జి దేశాయ్ ఖండించారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాల పట్ల కేంద్రం వివక్షతనుచూపుతున్నదనేశ్రీ పి. కె. దేవ్ చేసిన ఆరోపణకు సమాధానమిస్తూ శ్రీ దేశాయ్, అటి సంఘటనలను పేర్కొన్న వలసిందిగాను, దృష్టాంతాలు చెయవలసిందిగాను కోరాడు. సత్యుడు చేసే ఆరోపణలు యదార్థాలని తేలే పక్షంలో సరి విధించే శిక్షను స్వీకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. కేంద్రం వహించే ఇష్టపడే ఎట్టి వివక్షత లేదని ఆయన అన్నారు.

వరదేవ్ రేవు అభివృద్ధికై ఒరిస్సా ప్రభుత్వం ఖర్చుచేసిన డబ్బును కేంద్రం తిరిగి చెల్లించేది లేదని ఆర్థిక మంత్రి అన్నారు. ఒరిస్సా ప్రభుత్వం ఆ రేవును పూర్తి చేయలేకపోయింది. కావున అయిన ఖర్చు చెల్లించని వరకుపైననే కేంద్రం ఆ ప్రాజెక్టును చేపట్టిందని ఆయన వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వాల ప్రణాళికా కార్యక్రమాలకై కేంద్రం ఇచ్చే సహాయం ప్లానింగ్ కమిషన్ నిర్దేశించే కేటాయింపు పద్ధతులకు లోబడి వుంటుందని తాము నిష్పాక్షపాతి ప్రాధాన్యతమాన్ని అనుసరించి ఎత్తులు పూర్తి అవుతున్నదీలేదీ ప్లానింగ్ కమిషన్ ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వుంటుందని, అంగే వ్యయాన్నిబట్టి కేంద్రం తర్వాత చెరింపులను చేస్తుందని శ్రీ మురార్జీ దేశాయ్ తెలిపారు.

జనవరి ఒకటవ తేదీ "శాంతి దినంగా" పరిగణన: ఉథాంట్ విజ్ఞప్తి

న్యూయార్క్, డిసెంబర్ 21—జనవరి ఒకటవ తేదీని "శాంతి దినంగా" పరిగణించాలని పోప్‌పాల్ చేసిన విజ్ఞప్తిని సమితి కార్యదర్శి ఉథాంట్ సమర్థించారు.

ఈ సంప్రదాయాన్ని భవిష్యత్తులో కూడా కొనసాగించాలని ఉథాంట్ పోప్‌పాల్‌కు వ్రాసిన లేఖలో తెలిపారు.

పశ్చిమ బెంగాల్ పరిస్థితి

ప్రావ్దా విలేకరి వ్యాఖ్య

మాస్కో, డిసెంబరు 21— పశ్చిమ బెంగాలి పరిస్థితిపై ప్రావ్దా పత్రిక విమర్శ వ్యాఖ్యలు వ్రాశారు. ఈ వ్యాఖ్యలు మాస్కోలో నుంచి ఆ పత్రిక విలేకరి పంపారు.

పశ్చిమ బెంగాల్ గవర్నరు పదవినుంచి ప్రభుత్వాన్ని రద్దుచేయడం రాజ్యాంగ రీత్యా వివాదాస్పదమైన విషయమని ఎటిలేకులు భావిస్తున్నారని ఆ విలేకరి తెలిపాడు. అయితే, గవర్నరు పదవిని ప్రత్యక్షంగా ఏమీ చేయడం జరగలేదు. పశ్చిమ బెంగాలలో మధ్యంతర ఎన్నికలు జరిపడం సముచిత పద్ధతులలో జరగవని ఆ వార్తలు సూచించడం జరిగింది.

కలకత్తాలోను, రాష్ట్రంలో ఇతర ప్రాంతాలలోను ప్రదర్శనలు జరగడం దృష్ట్యా పదవినుంచి ప్రభుత్వానికి ప్రజల సానుభూతివున్నట్టు వ్యక్తపరుస్తున్నదని రష్యా కమ్యూనిస్టుపార్టీ పత్రిక మ్యాగజీన్ విలేకరి తెలిపాడు.

పోప్‌పాల్‌తో ప్రెసిడెంట్ జాన్సన్ సమావేశం

వాషింగ్టన్, డిసెంబర్ 21— దూర ప్రాచ్యం నుంచి స్వదేశానికి తిరిగి వచ్చే సందర్భంలో ప్రెసిడెంట్ జాన్సన్ రోమ్‌లో కొద్దిసేపు ఆగి, పోప్‌పాల్‌ను సందర్శించవచ్చునని తెలుస్తున్నది.

ప్రెసిడెంట్ జాన్సన్ నిన్న ఆస్ట్రేలియా వెళ్ళారు.

జనవాక్యం

ఇన్‌లేండ్ కవర్ల కొరత

సుమారు 20 రోజుల నుంచి విజయవాడ హెడ్ పోస్టాఫీసులో ఇన్‌లేండ్ కవర్లు లేక కరవు ఏర్పడినది. ఇన్‌లేండు కవరు వచ్చినవెంటనే ప్రతి పేదవాడికీ పొదుపుగా వుండడంవల్ల, ఈ కరువువల్ల పేద ప్రజలు చాలా బాధపడుతున్నారు. ఇదేమాదిరి కరువు గత డిసెంబరు నెలలో వచ్చింది సంవత్సరం కాకముందే తిరిగి కరవు ఏర్పడి వచ్చిన ప్రజలకు ఇక్కట్లు తెచ్చిపెట్టినది. అందుకే పేద ప్రజలు నిత్యం పోస్టాఫీసుకు కవర్లు వచ్చినవా? అని ఆశతో వచ్చి రానందున తిరిగి వెళ్ళిపోతున్నారు.

ప్రజలు ఎంత ఇబ్బంది పడతారో అని ముందుగానే ప్రభుత్వం తగు జాగ్రత్తగా వుంటే ఇంత కరవు ఏర్పడి వుండేది కాదు. అది కాక వున్నదాంట్లో ముందుగా శ్రద్ధ తీసుకొని, ప్రభుత్వంవారికి తెలిసిన ఇంత కొలయాసు వుండేది కాదు.

కేంద్ర ప్రభుత్వంవారు వెంటనే తగు చర్యలు తీసుకొని, ఇన్‌లేండు కవర్లు రాష్ట్రంలో కరవు లేకుండ, పప్పలు చెయించి పేద ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండ చూడవలసినదిగా మనవిచేస్తున్నాను.

కోట సుబ్రహ్మణ్యం,
కార్యదర్శి, ఏపీ కాంగ్రెసు కమిటీ,
విజయవాడ.

ఉపాధ్యాయేతర సిబ్బంది: త్రివిధ లాభదాయక పథకం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యిడెడ్ పాఠశాలలలోని ఉపాధ్యాయులకు ప్రావిడెంటు ఫండు, పెన్షన్, గ్రాట్యూటీ పొకర్యాలను 1961 ఏప్రిల్ నుంచి అమలు జరిపింది. కాని అదే పాఠశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయేతర సిబ్బందికి ఉత్తర్వులు వర్తించలేదు ఇది చాలా ఎబ్బంకరం.

పురపాలకసంఘాల యాజమాన్యాన పనిచేస్తున్న ఉపాధ్యాయేతర సిబ్బందికి ప్రభుత్వంవారు గత ఎప్రిల్ నుంచి ఆ పొకర్యాలు వర్తింప చేశారు. గమ్మత్తేమంటే, జిల్లా పరిషత్తు పురపాలక సంఘాల యాజమాన్యం కలిగిన పాఠశాలలలోని ఉపాధ్యాయేతర సిబ్బందికి ఎట్టి అన్యాయం, ఎట్టి పని కలవో అట్టి అన్యాయం, ఆ పనే కలిగివున్న ఎయిడెడ్ పాఠశాలలలోని ఉపాధ్యాయేతర సిబ్బందికి ఆ పొకర్యాలు కలుగచేయక పోవడం అన్యాయం.

ఉద్యోగ విరమణ పిదప కనీసం ఆపాట పొకర్యాలే లేకుండే ప్రతికడం దుర్లభం.

కనుక, ప్రభుత్వంవారు దయతో ప్రావిడెంటు ఫండు, పెన్షన్, గ్రాట్యూటీ పొకర్యాలను ఎయిడెడ్ పాఠశాలలలో పని చేస్తున్న ఉపాధ్యాయేతర సిబ్బందికి కూడా వర్తించేటట్టు ఉత్తర్వులు మంజూరు చేయాలనవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

కె. ఉమామహేశ్వరరావు,
ప్రెసిడెంటు,

పశ్చిమ బెంగాల్‌లో దౌర్జన్యరూపం దాల్చిన శాసనోల్లంఘన ఉద్యమం

కలకత్తాలో దౌర్జన్యాలకు దిగిన గుంపులను చెదరగొట్టడానికి పోలీసుల కాల్పులు

ఒక బాలికతో సహా 48 మంది విద్యార్థుల అరెస్టు

కలకత్తా, డిసెంబర్ 20—

యునైటెడ్ ఫ్రంట్ నాయకత్వాన జరుగుతున్న శాసనోల్లంఘన ఉద్యమం సందర్భంలో నేడు నగరంలో విద్యార్థులు గృహదహనాలు, తదితర దౌర్జన్య చర్యలకు పాల్పడిన ఫలితంగా పోలీసులు ఒక రౌండు కాల్పులు జరిపారు. 31 సార్లు బాష్పవాయువు ప్రయోగించి, లాఠీచార్జి జరిపారు.

శాసనోల్లంఘన ఉద్యమంలో నేడు విద్యార్థులు ప్రదర్శనలు జరిపారు. వీరు పోలీసులపైన, ప్రభుత్వ కార్యాలయాలపైన పెట్రోలు బాంబులు, రాళ్ళు రువ్వారు. ఈ సందర్భంలో యూనిక్ బస్సులను, పోలీసు వ్యాన్లను కూడా ప్రదర్శకులు ఉపయోగించారు.

సెంట్రల్ కలకత్తాలో నేడు దాదాపు మూడు గంటలపాటు పోలీసులకు, విద్యార్థులకు మధ్య తీవ్ర సంఘర్షణ జరిగింది.

48 మంది విద్యార్థుల అరెస్టు

ఎస్ప్లనేడ్ ప్రాంతంలో నేడు ఒక బాలికతో సహా కనీసం 48 మంది విద్యార్థులు అరెస్టు అయినారు.

సిటీ పోలీసు కమిషనర్ శ్రీ పి. కె. సేన్ పత్రికల వారితో మాట్లాడుతూ సెంట్రల్ కలకత్తాలో జరిగిన ఘర్షణ సంఘర్షణలలో నేటి రాత్రి 122 మందిని అరెస్టు చేసినట్టు చెప్పారు.

చివరకు పరిస్థితి తర్వాత నగరంలో ప్రశాంత పరిస్థితి ఏర్పడినదని, బస్సులు మామూలుగా నడుస్తాయని అయన చెప్పారు.

పత్రికల వారిపై పోలీసుల దాడి

ఎస్ప్లనేడ్ ప్రాంతంలో నేటి సాయంత్రం దాదాపు 30 మంది విలేకరులను, ఫొటోగ్రాఫర్లను పోలీసులు కొట్టినట్లు ఇండియన్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ నిర్మల్ ఘోష్ ప్రకటించారు.

వారిలో ఆనందబజార్ పత్రికలో చేస్తున్న ఫొటోగ్రాఫర్ తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తుండగా పోలీసులు వారిని కొట్టినట్టు అయన తెలియజేశారు.

ప్రదర్శనంపై పోలీసుల లాఠీచార్జి జరిపినప్పుడు ఈ దాడి జరిగినట్టు శ్రీ ఘోష్ అన్నారు.

పత్రికా విలేకరులపై పోలీసుల అమానుషమైన దాడిని ఇండియా కలకత్తా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శ్రీ అమియా దాస్‌గుప్తా, ప్రెస్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ అమియా తారన్‌దారి ఒక సంయుక్త ప్రకటన చేశారు.

రాష్ట్రీయ సంగ్రామ సమితి కాయింట్ కన్వీనర్ శ్రీ జతీన్ చక్రవర్తి, శ్రీమనోరంజన్ రాయ్‌లు ఈ దిగువ ప్రకటన చేశారు:

పత్రికా విలేకరులు, ఫొటోగ్రాఫర్లపై పోలీసుల అత్యాచారాలను ఇండియాదాటికి మాటలుదాటవు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం వారిపైన గురించు కొడ్డలు ఇవి. నిన్నటికి వారిని పోలీసులు తీవ్రంగా కొట్టారు.

జంట నగరాలలో వ్యాపార సంస్థలపై అకస్మిక దాడులు

కేంద్ర వాణిజ్యశాఖ నిబ్బందిచే అక్రమ పద్ధతుల స్వాధీనం : 53 మంది అరెస్టు

హైదరాబాద్, డిసెంబర్ 20— కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖకు చెందిన ఎన్‌ఫోర్స్‌మెంట్ నిబ్బంది నేడు హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో ఒకేసారి 110 సంస్థలపై ఆకస్మికంగా దాడులు జరిపి పెక్కు పత్రాలను స్వాధీనం చేసుకొన్నారు.

ఫార్వర్డ్ మార్కెట్ కమిషన్ ఏర్పాటు చేసిన మూడేళ్ళ, మూడు గింజల చట్ట పరిధిలోనున్న ఫార్వర్డ్ వ్యాపారాలలో పెక్కు లక్షల రూపాయలకు సంబంధించిన వాణిజ్య పత్రాలని చెప్పబడే ఈ కాగితాలను వారు స్వాధీనం చేసుకున్నారట.

వాణిజ్య మంత్రిత్వ శాఖకు చెందిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరు శ్రీ ఎస్. కె. దత్తు ల్వేది, సీనియర్ అధికారులతో కూడిన అయన నిబ్బంది ఏర్పాటు చేసిన దాడులు జరిగాయి.

వారు ఇందుకోసం న్యూఢిల్లీ నుంచి ప్రత్యేకంగా వచ్చారు.

ఈ చట్ట విరుద్ధ వ్యాపారంలో పాల్గొన్నారని ఆరోపించబడిన 53 మందిని అరెస్టు చేసినట్టు శ్రీ చతుర్వేది నేటి రాత్రి ప్రొద్దుపోయిన తర్వాత తెలియజేశారు.

గౌహతి, డిసెంబర్ 20— అస్సాం ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడుగా శ్రీ దిజయ చంద్ర భగవతి నేడు కాంగ్రెసుకు ఎన్నికయినారు.

నవదీప్ పరమణ చేస్తున్న అధ్యక్షుడు శ్రీ శరత్ చంద్ర సిన్హా ఉపాధ్యక్షుడుగా ఎన్నికయినారు.

విదేశీయులపై కూడా హిందీ వ్యతిరేక ప్రదర్శకుల ఒత్తిడి

మద్రాసు, డిసెంబర్ 21— విద్యార్థి ప్రదర్శకులు హిందీ వ్యతిరేక నినాదాలు చేయవలసిందిగా బలవంతం చేయడంతో ఇద్దరు విదేశీయులు నేడు ఇక్కడ ఇబ్బందులు కొనవలసివచ్చింది.

వారు ప్రయాణం చేస్తున్న ఒక టాక్సీని ప్రదర్శకులు నగర ప్రాంతంలో ఒక చోట ఆపి, "హిందీ నశించాలి" "తమిళం వర్ధిల్లాలి" అంటూ తమిళంలో నినాదాలు చేయవలసిందిగా వారిని కోరారు.

ఆ మాటలు ఉచ్చరించడం తమకు కష్టమని విదేశీయులు అనగా, విద్యార్థులు ఆ మాటలను ఉచ్చరించవలసిన పద్ధతిని నేర్పారు.

తెలుగు మాటలు బోధించు కలిగిన ఒక జూనియర్ కాలేజీలో ప్రయాణంచేస్తున్న కొందరు అంధులచేత కూడా విద్యార్థులు హిందీ వ్యతిరేక నినాదాలు చేయించారు.

తెలుగు మాటలను హిందీలో అనువదించిన విద్యార్థులు, వారి వెంట పడ్డారట.

సైప్రస్ సమస్యపై భద్రతాసంఘం చర్చ

న్యూయార్క్, డిసెంబరు 21— సైప్రస్ పరిస్థితిని గురించి చర్చించడానికి భద్రతా సంఘం నిన్న సమావేశమయినది.

సమావేశంలో పాల్గొనడానికి గ్రీసు, టర్కీ, సైప్రస్ ప్రతినిధులను ఆహ్వానించడం జరిగింది.

సైప్రస్‌లోని పరిస్థితి కొంతవరకు మెరుగుపడినదని, అయితే ఇరు పక్షాల మధ్య ఇంకా ఘర్షణలు జరుగుతున్నాయని సెక్రటరీ జనరల్ ఊ తాంట్ చెప్పారు.

ముందుగా సైప్రస్ విదేశాంగ మంత్రి సైప్రస్ ప్రతినిధి యోయ ప్రసంగించారు. సైప్రస్‌లో మన్నికైన శాంతి స్థాపనకు దోహదకరమైన చర్యలను గురించి పరిశీలించాలని అయన విజ్ఞప్తి చేశారు.

అయితే యుద్ధం, లేదా ఇతర బెదరింపులను జడుపులను సంప్రతింపులను కొనసాగించాలనే వాదనను అయన నిరసించారు.

సైప్రస్‌పై దుర్మార్గమైన దాడి జరగబోతుందని హామీనిచ్చిన ఎథెన్స్ జాతీయ దళాలను రద్దు చేయాలంటారని అయన అన్నారు.

సైప్రస్ సమస్యను సైప్రస్ ప్రజలు పరిష్కరించుకోవాలని, అది గ్రీసు, టర్కీల మధ్య సమస్య కాదని అయన అన్నారు.

హైదరాబాద్, బెంగుళూరు బస్సు సర్వీసు

హైదరాబాద్, డిసెంబర్ 21— నేటి 23 వ తేదీ నుంచి ఆర్. టి. సి. హైదరాబాద్ బెంగుళూరు మధ్య రోజూ బస్సు సర్వీసును నడుపుతుంది.

ప్రస్తుతం రెండురోజులు కొనసాగుతున్న మాత్రమే సర్వీసు నిర్వహిస్తున్నది.

తిరుపతిలో విద్యార్థుల సమ్మె

హైదరాబాద్, డిసెంబర్ 21— తిరుపతిలోని పలు కళాశాలలో మూడు వేల మంది విద్యార్థులు "హిందీని రుద్దడానికి" నిరసనగా నేడు సమ్మె చేశారు.

నైజీరియాలో అంతర్యుద్ధం అంత మైందనడానికి తోడ్పడేందుకు పోప్‌పాల్ ఇద్దరు పత్రికలవారి బృందాన్ని పంపినట్టు బాటికన్ సిటీ వార్త.

యు. పి. అసెంబ్లీలో ప్రతిపక్షం వాకౌట్

లక్నో, డిసెంబర్ 20— రాష్ట్రమంత్రులు ఇద్దరు ఢిల్లీలో విదేశపు ఉత్తర్వులు ఉల్లంఘించి నందుకు వివరం వెలిబుచ్చే తీర్మానంపై చర్చకు సమాధానం చెప్పడానికి ముఖ్యమంత్రి తన అశక్తతను తెలియజేసి నందుకు నిరసనగా ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో ప్రతిపక్షం సభ్యులు వాకౌట్ చేశారు.

రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ రామస్వరూప్ వర్మ, కార్మికమంత్రి శ్రీ ప్రభునారాయణ సింగ్ ఇద్దరిని సభ్యులు వాకౌట్ చేశారు.

రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ రామస్వరూప్ వర్మ, కార్మికమంత్రి శ్రీ ప్రభునారాయణ సింగ్ ఇద్దరిని సభ్యులు వాకౌట్ చేశారు.

ఈ విషయాన్ని గురించి తనకు పూర్తిగా తెలియనందువల్ల తాను ఈ చర్చకు సమాధానం చెప్పనందుకు ముఖ్యమంత్రి శ్రీ చరణ్ సింగ్ విచారం వ్యక్తం చేశారు. చర్చకు సమాధానం చెప్పడానికి క్షమించవలసిందిగా అయన కోరారు.

కాంగ్రెసు సభ్యులు వాకౌట్ చేసిన తర్వాత సభ్యులు తీర్మానాన్ని తిరస్కరించారు.

అంతకు ముందు శ్రీ కర్మ చర్చకు సమాధానం చెబుతూ మంత్రులు చర్యను గట్టిగా సమర్థించారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలో ఇందిరా పెండెంట్ చేరిక

న్యూఢిల్లీ, డిసెంబర్ 20— లోక్‌సభలో ఇందిరా పెండెంట్ సభ్యుడు శ్రీ పాపాలాయి హోతాకిని నేడు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలో చేర్చుకొన్నారు.

ప్రధాని బెంగాలీలో చెప్పిన జవాబుకు రాజ్యసభ విస్మయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 20— అధికారభాషల (సవరణ) బిల్లుపై చర్చ సందర్భంలో ఒక ప్రశ్నకు ప్రధాని బెంగాలీలో సమాధానం చెప్పడంపై రాజ్యసభ సభ్యులు విస్మయపడ్డారు.

తాను విద్యార్థిగా శాంతినికేతన్‌లో గడిపినప్పుడు, అక్కడి తన అనుభవాలను వివరిస్తూ, శ్రీమతి గాంధీ, దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన బాలబాలికలు, ఇంగ్లీషు కాక, అదనంగా మరొకటి మూడు భాషలను ఏ విధంగా మాట్లాడగలరో వివరిస్తుండగా కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ భూపేష్ గుప్తా ఇంగ్లీషులో

"మీరు బెంగాలీలో మాట్లాడగలరా" అని అడ్డుప్రశ్నించారు.

"అవును ఎస్తో. ఎక్కువ తోస్తో నని, కింతు ఎలనే తోల్చ న"(నేను కొద్దిగా మాట్లాడగలను అయితే ఇక్కడ మాట్లాడను) అని చక్కని హర్షధ్వానాల మధ్య శ్రీమతి గాంధీ స్వచ్ఛమైన బెంగాలీ ఉచ్చారణలో సమాధానం చెప్పారు.

రాజకీయేతర కార్యక్రమాలకు విదేశీ ధన వినియోగం

దర్యాప్తుకు ప్రభుత్వం కమిషన్‌ను ఏర్పరచబోదని ఉపప్రధాని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 21—

రాజకీయ కార్యకలాపాలకు విదేశీ నిధుల దుర్వినియోగంపై దర్యాప్తుకు ప్రభుత్వం కమిషన్‌ను ఏర్పాటు చేయబోదని నేడు లోకసభలో ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ తెలిపారు.

శ్రీ ఎస్. ఎం. బెనర్జీ వేసిన ప్రశ్నకు ఉపప్రధాని శ్రీ దేశాయ్ సమాధానమిస్తూ కేంద్ర నేర పరిశోధన సంస్థ గత జనవరి ఎన్నికలలోను ఇతర అవసరాల సందర్భంలోను విదేశీ నిధుల వినియోగం గురించి ప్రభుత్వానికి నివేదికను అందచేసిందని అయన తెలిపారు.

ఆ నివేదికవల్ల భారతదేశంలో సి. ఎల్. 480 నిధులు దుర్వినియోగం చేయబడినట్టు ఏమీ వెల్లడి కాలేదని అయన అన్నారు.

శ్రీ బెనర్జీ మాజీ ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి చేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ గత జనవరి ఎన్నికల సమయంలో సి. ఎల్. 480 నిధులనుంచి అమెరికా రాయబార కార్యాలయంలో పెద్దమొత్తంలో డబ్బుతీసి కొన్నదని, ఆ డబ్బును ఎలా వినియోగం చేశారో ప్రభుత్వం ఎప్పుడైనా దర్యాప్తు జరిపిందా అని ప్రశ్నించారు.

అమెరికా రాయబార కార్యాలయం తన అవసరాల కొరకు సి. ఎల్. నిధుల నుంచి డబ్బు తీసుకొన్నదని. ఆ ధనం దుర్వినియోగం చేయబడినట్టు ఎట్టి సమాచారం అందలేదని శ్రీ దేశాయ్ తెలిపారు.

డానికి పోలీసులు 11 రౌండ్లు కాల్పులు జరిపారు.

అక్కడ పార్కు చేయబడివున్న పెట్రోలు బస్సులను తగలబెట్టడానికి, డబ్బు దొంగిలించడానికి అల్లరిమూకలు విఫలయత్నం చేసినట్టు పోలీసులు చెప్పారు.

కాల్పుల మూలంగా పెక్కుమంది గాయపడ్డారని పోలీసులు తెలియజేశారు.

రాజభవన్ దక్షిణపు గేటువద్ద ఒక ప్రభుత్వం బస్సుకు నిప్పుపెట్టారు. అయితే అగ్నిమాపకదళం వెంటనే వచ్చి మంటలను ఆర్పివేసింది.

అల్పిపై పుల నుంచి పోలీసు గస్తీ కేంద్రాలపై రాళ్ళు, పేలుడు పొగ్గు పదార్థాలతో, ఎస్ప్లనేడ్ ప్రాంతంలో తాము రాష్ట్రబాయువ్రయోగం జరపవలసి వచ్చిందని పోలీసులు అన్నారు.

ఎస్ప్లనేడ్ వద్ద గల ప్లేట్ ఫారమ్ "గూమ్‌టీ" వద్ద గుమికూడిన సమూహాన్ని చెదరగొట్టడానికి పోలీసులు మరి రెండు రౌండ్లు కాల్పులు జరిపారు.

మరొక చోట తమపై బాంబులతో దాడి చేసిన గుంపుపై పోలీసులు పేరొకసారి రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. ఈ సందర్భంలో ఒక వ్యక్తిని అరెస్టు చేశారు.

నలుగురు పోలీసులకు బాంబుల వల్ల గాయాలు తగిలాయి.

నేడు అనేకమందిని అరెస్టు చేశారు.

పోలీసులకు, యునైటెడ్ ఫ్రంట్ అనుయాయులకు మధ్య సంఘర్షణలు జరుగుతూనే వున్నవి.

కలకత్తాలో బాంబు ప్రేలుడు

(1 వ పేజీ తరువాయి)

పి. ఐ. బి - నొవొస్తి ఒప్పందం వ్యవహారం

లోకసభలో సభ్యుని ఆరోపణకు మంత్రి తిరస్కృతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 20— సోవియెట్ వార్తాసంస్థ నొవొస్తికి, కేంద్ర ప్రభుత్వానికి చెందిన ప్రెస్ ఇన్‌ఫర్మేషన్ బ్యూరోల మధ్య కుదిరిన ఒప్పందంపై తాను తప్పు ప్రకటనలు చేసినట్టు వచ్చిన ఆరోపణను నేడు లోకసభలో సమాచార శాఖ మంత్రి శ్రీ కె. కె. షా అంగీకరించడానికి నిరాకరించారు.

తప్పు ప్రకటనలు చేశారనే ఈ ఆరోపణను స్వతంత్ర సభ్యుడు శ్రీ డి. ఎన్. వల్లోడియా చేశారు.

ఈ ఆరోపణను నిరాకరిస్తూ, శ్రీ షా, సభ్యుడు సభలో చేసిన మూడు ప్రకటనలలో పొంతనలేదని ప్రత్యారోపణ చేశారు.

నొవొస్తీ, ప్రెస్ ఇన్‌ఫర్మేషన్ బ్యూరోలు చేసుకొన్న ఒప్పందం కింద, నొవొస్తీ వార్తలను పి. ఐ. బి. వంపిణీ చేయాలని లేదని. కాగా నొవొస్తీ (ఎ. పి. ఎన్.) అలా చేస్తుందని శ్రీ షా తాను సభలో అంతకు ముందు చేసిన ప్రకటనను సమర్థించుకొన్నారు.

చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక బిల్లుకు లోకసభ ఆమోదం

చట్టాన్ని అసాధారణ పరిస్థితులలో మాత్రమే ఉపయోగిస్తామని హోంమంత్రి హామీ

అతివాద, మితవాద కమ్యూనిస్టులు, ఎస్.ఎస్.పి. సభ్యుల వాకౌట్

న్యూఢిల్లీ, డిసెంబర్ 20—

చట్ట విరుద్ధ కార్యకలాపాల (నిరోధక) బిల్లు చట్ట రూపం ధరించినప్పుడు దాని మూలంగా సంక్రమించే "అసాధారణ అధికారాలను" "కేవలం అసాధారణ పరిస్థితుల"లో మాత్రమే వినియోగించడం జరుగుతుందని కేంద్ర హోం మంత్రి శ్రీ చవాన్ విస్పష్టమైన హామీ నిచ్చిన తర్వాత లోకసభ నేడు ఆ బిల్లును ఆమోదించింది.

బిల్లుపై ఓటింగ్ జరగడానికి ముందు అతివాద, మితవాద కమ్యూనిస్టులు, సంయుక్త సోషలిస్టులు ఇండిపెండెంట్ ప్రోగ్రెసివ్ గ్రూపు సభ్యులు సభ నుంచి వెళ్ళిపోయారు.

కాగా, జనసంఘం, స్వతంత్ర సభ్యులు సభలో నేవుండి బిల్లుకు వ్యతిరేకంగా ఓటు చేశారు.

116-15 ఓట్ల తేడాతో బిల్లు ఆమోదింపబడింది.

కృషీయ వర్గానికి చెందిన సభ్యులు ఈ బిల్లును కాంగ్రెసేతర పక్షాలను, భారత ప్రజాస్వామ్యాన్ని హతం చేయడానికి ఉద్దేశించబడిన దిమర్శించారు.

కృషీయ వర్గానికి సమాధానమిస్తూ శ్రీ చవాన్ ప్రజాస్వామికి ఏ పార్టీపై కక్ష లేదని పునరుద్ఘాటించారు.

ప్రభుత్వానికి అతివాద కమ్యూనిస్టు, స్వతంత్ర పార్టీలనుంచి శత్రు వైఖరి వున్నదని భావించడం పూర్తిగా పొరపాటని అయన అన్నారు.

దేశం పరిణామక్రమంలో వయసిస్తున్నదని, అది మార్పుచెందక తప్పదని. ఏవైనా కష్టాలు దేశస్వాతంత్ర్యాధికారానికి, పరిస్థితికి ముప్పు కొనవచ్చేరీతిలో పరిణామం ఎదురవుతే, ఈ బిల్లును ఉపయోగించవలసి వున్నదని అయన చెప్పారు.

ఈ బిల్లువల్ల ప్రభుత్వానికి సంక్రమించే అధికారాలను వినియోగించడం గురించి జనసంఘం వెలిబుచ్చినఆరోపణ విషయంలో మాట్లాడుతూ శ్రీ చవాన్ ఇది చాలా అసాధారణమైన చట్టమని. ఈ అధికారాలను, అసాధారణ పరిస్థితులలో మాత్రమే వినియోగించడం జరగలదని తాను సభకు హామీ ఇవ్వగలనని స్పష్టం చేశారు

చర్చ తుదిదశలో ప్రతిపక్ష సభ్యులు, పార్టీ సిద్ధాంతాల ప్రసక్తియం లేకుండా, ఈ బిల్లు ప్రజాస్వామ్యానికి ముప్పు తేగలదని పేర్కొన్నారు.

పచ్చే సెప్టెంబర్‌కు నాల్గవ ప్రణాళిక ముసాయిదా

ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుని వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 20— 1969 మంది ప్రారంభమయ్యే నాల్గవ ప్రణాళిక 'కన్నీటి తుడిచే కాదని' ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ చైర్మన్ శ్రీ గాడ్గిల్ నేడు ప్రణాళికా సంఘం ఇష్టాగోష్ఠి సంప్రతింపుల సంఘానికి హామీనిచ్చినట్లు తెలుస్తున్నది.

ప్రణాళిక ముసాయిదా 1968 సెప్టెంబర్ నాటికి పూర్తికాగలదని. 1969 ఏప్రిల్ ఒక ఉప తేదీనాటికి ప్రణాళిక అమలు జరిగే తుది రూపం సిద్ధం కాగలదని అయనచెప్పారు.

ఈ సమావేశానికి ప్రధాని ఇందిరాగాంధీ అధ్యక్షత వహించారు.

ఉపఎన్నికలో డి. ఎం. కె. విజయం

మద్రాసు, డిసెంబరు 21— వేలంబిల్లా శంకరి (రిజర్వుడు) నియోజక వర్గం నుంచి రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఉప ఎన్నికలో అధికార పార్టీ అయిన డి.ఎం. కె. అభ్యర్థి గెలిచారు.

డి. ఎం. కె. శాసనసభ్యుని మృతివల్ల ఈ ఉపఎన్నిక జరిగింది.

తనతో పోటీచేసిన కాంగ్రెసు అభ్యర్థిపై 11500 ల ఓట్ల అధిక్యతతో డి. ఎం. కె. అభ్యర్థి గెలిచాడు. గత జనవరి ఎన్నికలలో డి. ఎం. కె. 13 వేల ఓట్ల అధిక్యతతో ఈ సీటు గెలిచింది.

ఆస్ట్రేలియా ప్రధానికి శ్రద్ధాంజలి

పార్లమెంటులో ప్రధాని ఇందిరాగాంధీ చే

న్యూఢిల్లీ, డిసెంబర్ 21— సముద్రంలో ఈతకువెళ్ళి అస్ట్రేలియా ప్రధాని దుర్మరణం చెందినందు అయన దేశానికేకాక యావత్ ప్రపంచానికి కొరతయేనని పార్లమెంటులో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ శ్రద్ధాంజలి ఘటించారు.

దివంగతులైన ఆస్ట్రేలియా ప్రధానికి ప్రధాని పార్లమెంటు రెండు సభలలో శ్రద్ధాంజలి చెప్పారు. ఆస్ట్రేలియా ప్రధాని పదవి రెండు సంవత్సరాలు మాత్రమే హోల్ట్ నిర్వహించినా, పరిపాలనలో విశిష్ట స్థానాన్ని ఆక్రమించారని అపి అన్నారు.

ఉపఎన్నికలో డి. ఎం. కె. విజయం

మద్రాసు, డిసెంబరు 21— వేలంబిల్లా శంకరి (రిజర్వుడు) నియోజక వర్గం నుంచి రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఉప ఎన్నికలో అధికార పార్టీ అయిన డి.ఎం. కె. అభ్యర్థి గెలిచారు.

డి. ఎం. కె. శాసనసభ్యుని మృతివల్ల ఈ ఉపఎన్నిక జరిగింది.

తనతో పోటీచేసిన కాంగ్రెసు అభ్యర్థిపై 11500 ల ఓట్ల అధిక్యతతో డి. ఎం. కె. అభ్యర్థి గెలిచాడు. గత జనవరి ఎన్నికలలో డి. ఎం. కె. 13 వేల ఓట్ల అధిక్యతతో ఈ సీటు గెలిచింది.

బాలల శారీరక మానసిక అభివృద్ధికి కృషి

స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రధాన పాత్ర వహించాలని రాష్ట్రపతి ఉద్బోధ

తిరువేంద్రంలో 'నెహ్రూల్యాండ్'కు శంకుస్థాపన

తిరువేంద్రం, డిసెంబర్ 21—

బాలల శారీరక, మానసికాభివృద్ధి కృషిలో స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రధాన పాత్ర వహించాలని రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ నేడు ఉద్ఘాటించారు.

సమాజంలో నవచైతన్యాన్ని తీసుకువచ్చే విషయంలో కూడా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన పాత్ర వహిస్తాయని రాష్ట్రపతి అన్నారు.

తిరువేంద్రం లయన్స్ క్లబ్‌కు చెందిన నెహ్రూ ల్యాండ్ "బాలవన"కు శంకుస్థాపన చేస్తూ రాష్ట్రపతి పై విధంగా అన్నారు.

అమెరికాలోని డిస్నీల్యాండ్ మాదిరిగా ఈ నెహ్రూల్యాండ్"ను నిర్మించవలసిందిగా, స్వర్గీయ ప్రధానినెహ్రూ పేరిటవున్న నామకరణం చేయడం జరిగింది. బాలల మనోవికాసానికి దానిని నిర్మిస్తున్నారు. నెహ్రూల్యాండ్‌లో బాలవన నిర్మాణం ఒక భాగం. బాలల మానసిక శారీరక అభివృద్ధికి ఈ బాలవన దోహదం చేస్తుంది.

ఇండియాలో ప్రజాస్వామ్యం బాగా అభివృద్ధిలోకి వచ్చిందని దేశంలోని దరిద్రనారాయణులకుకూడా అభివృద్ధి చెందడానికి సమాన అవకాశాలు కలుగజేయడమే ప్రజాస్వామ్యమని రాష్ట్రపతి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఇంటి, గుడ్డి, చెవిటి పిల్లలకు, ఇతర వికలాంగులకుకూడా సమానావకాశాలు కల్పించాలని. వికలాంగులైన కారణంగా వారికి అభివృద్ధిలేంది అవకాశాలను త్రోసిపుచ్చకూడదని రాష్ట్రపతి అన్నారు.

వికలాంగులైనప్పటికి, బాలల మానసిక శారీరకాభివృద్ధికి తగు అవకాశాలు కల్పించాలని రాష్ట్రపతి అన్నారు.

"మన పిల్లలారీ రక, మానసికాభివృద్ధిని, నైతిక వర్తన అభివృద్ధికి మనం చెప్పే కృషిపై జాతి భవిష్యం ఆధారపడి వున్నది"ని రాష్ట్రపతి అన్నారు.

శ్రీ ద్వివేదికి అస్వస్థత

న్యూఢిల్లీ, డిసెంబర్ 20— లోకసభలో సి. ఎస్. పి. గ్రూపు నాయకుడు శ్రీ ఎస్. ఎన్. ద్వివేదికి కడుపునొప్పికి చికిత్స నిమిత్తం ఆలిండియా మెడికల్ సైన్సెస్ ఇన్‌స్టిట్యూట్‌లో చేర్చారు.

శ్రీ ద్వివేది వంత్యాపై కరంగా కోలుకొంటున్నారని తెలుస్తున్నది.

జనరల్ ఇన్సూరెన్సును జాతీయం చేయకపోవచ్చునట

లోకసభలో శ్రీ మురార్జిదేశాయ్ సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 21 —

జనరల్ ఇన్సూరెన్సును జాతీయం చేయక పోవచ్చునని ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ నేడు లోకసభలో సూచించారు.

అనేక అనుబంధ ప్రశ్నలకు శ్రీ మురార్జీ దేశాయ్ సమాధానమిస్తూ జనరల్ ఇన్సూరెన్సులో ప్రభుత్వం తోడ్పాటు చేసుకోవడం అప్రస్తుతం. అనాలోచితమైన వ్యతంత్ర పార్టీ సభ్యుని వాదనను త్రోసిపుచ్చారు.

లోపాలు అవి చోట్ల వుంటాయని వాటిని నివారించడానికి ప్రభుత్వం కర్తవ్యమని శ్రీ దేశాయ్ స్పష్టంచేశారు.

జనరల్ ఇన్సూరెన్సును జాతీయం చేయాలా, వద్దా అన్న విషయాన్ని నేడు కేంద్ర మంత్రివర్గం పరిశీలించటంలో పడంలేదని అయన అన్నారు. అయితే ఈ విషయమై కేంద్ర మంత్రివర్గం ఒక నిర్ణయం తీసుకొన్నట్టయితే. దేని సభలో ఒక ప్రకటన చేయగలనని శ్రీ మురార్జీ వివరించారు.

జీవిత భీమాను జాతీయం చేసిన తరువాత, జీవిత భీమా కార్పొరేషన్ సమర్థవంతంగా పనిచేయడంలేదని. అయినప్పటికి జనరల్ ఇన్సూరెన్సును క్రమబద్ధం చేయాలని ప్రభుత్వం ఎందుకు సంకల్పించిందో తమకు అర్థం కావడం లేదని జన సంఘం సభ్యులు శ్రీ బొద్దదత్త శర్మ, శ్రీ బలరాజ్ మధోక్ ఇంకా పలువురు సభ్యులు ప్రశ్నించారు.

ప్రస్తుతం ఎయిడెడ్ కంపెనీల యాజమాన్యంలో వున్న జనరల్ ఇన్సూరెన్సులో కొన్ని లోపాలున్నవని, వాటిని నివారించడం ఎంతైనా అవసరమని శ్రీ దేశాయ్ సమాధానమిచ్చారు.

శ్రీ మురార్జీ దేశాయ్ తమ జీవితాన్ని భీమా చేశారా అని ప్రొఫెసర్ శర్మ ప్రశ్నించగా "లేదు. నా జీవితాన్ని ఇంతవరకు భీమా చేయలేదు. బహుశా ప్రొఫెసర్ శర్మ తమ జీవితాన్ని భీమా చేసి వుండవచ్చు. అయితే అంతమాత్రాన వారికి భీమాగురించి తెలుసు నని అనుకోవడానికి వీలులేదు. నాకుమాత్రం భీమా గురించి బాగా తెలుసు. ఎందుకంటే ఆర్థిక మంత్రిగా భీమా వ్యవహారాలను నేను పరిశీలించవలసి వున్నది" అని శ్రీ దేశాయ్ సమాధానమిచ్చారు.

జాతీయ ఆదాయంలో 1.7 శాతం పెరుగుదల

న్యూఢిల్లీ, డిసెంబర్ 21— గత సంవత్సరంకన్నా జాతీయ ఆదాయం 1.7 శాతం పెరిగినట్టు కేంద్రగణాంకసంస్థ 1966-67కు తయారుచేసిన అంచనాలు వెల్లడిస్తున్నాయని ఆర్థికశాఖ సహాయమంత్రి శ్రీ కె. వి. పట్టేడు లోకసభలో శ్రీ పీతాంబరశేషరి వేసిన ప్రశ్నకు సమాధానమిచ్చారు.

క్వాంగ్‌టుంగ్ రాష్ట్రంలో పోరాటం

హాంకాంగ్, డిసెంబర్ 21- క్వాంగ్‌టుంగ్ రాష్ట్రంలో మావో అనుకూల, ప్రతికూల వర్గాలమధ్య తీవ్ర పోరాటం చెలరేగినట్టు ఇక్కడకు వచ్చిన ప్రయాణీకుల ద్వారా తెలియవచ్చింది.

ఈ సందర్భంలో జరిగిన సంఘర్షణలలో చెప్పుకుంటి మరణించినట్టు వారు తెలిపారు. కాంటన్ ప్రదర్శన అనంతరం పైవికదాలను ఉపసంహరించడం జరిగిందని వారు వెల్లడించారు. పైవికదలకం ఉపసంహరణ అనంతరం ఉభయ వర్గాలమధ్య తీవ్రపోరాటం చెలరేగింది.

కాంటన్‌లో మావో వ్యతిరేక ప్రచారం ఉధృతంగా సాగుతున్నది.

కొరంలేక లోకసభ వాయిదా

న్యూఢిల్లీ, డిసెంబర్ 20— సభలో కోరం వుండేటట్టు చూడవలసిన బాధ్యత ఎవరిది అనే విషయమై ప్రతిపక్షం, కాంగ్రెస్ సభ్యులమధ్య వాగ్వాదం జరిగిన తరువాత, పదవీవిరుద్ధ కార్యకలాపాల (నిరోధక) బిల్లును ఆమోదించడానికి కోరంలేని కారణంగా నేటి సాయంత్రం ఆరు గంటల తర్వాత 40 నిమిషాలపాటు సమావేశమైన లోకసభను వాయిదా వేయవలసి వచ్చింది.

చైర్మన్ శ్రీ జి. ఎస్. ధిలాన్ సభా మర్యాదను గౌరవించి వలసిందిగా సభ్యులకు విజ్ఞప్తిచేస్తూ, అర్థగంట తర్వాత సమయంలో కోరం వుండేటట్టు చూడడం అన్నిపార్టీల బాధ్యతేనని అని అన్నారు.

ఈ సంస్కరణలపైన అరగంట చర్చను చేపట్టలేదు.

కలకత్తాలో బాంబు ప్రేలుడు

(1 వ పేజీ తరువాయి)

ఆక్కడ పార్కు చేయబడివున్న పెట్రోలు బస్సులను తగలబెట్టడానికి, డబ్బు దొంగిలించడానికి అల్లరిమూకలు విఫలయత్నం చేసినట్టు పోలీసులు చెప్పారు.

కాల్పుల మూలంగా పెక్కుమంది గాయపడ్డారని పోలీసులు తెలియజేశారు.

రాజభవన్ దక్షిణపు గేటువద్ద ఒక ప్రభుత్వం బస్

గ్రీసులో ప్రజాస్వామ్యం పునరుద్ధరణకు చర్యలు

స్వదేశం తిరిగి వెళ్లడానికి రాజు షరతు

రోమ్, డిసెంబర్ 21—

తాను తిరిగి గ్రీసుకు రావడానికి సిద్ధంగానే వున్నానని, అయితే దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పునరుద్ధరణ జరిగ గలదనే హామీ అవసరమని రాజు కాన్‌స్టాంటైన్ అన్నారు.

రాజు కాన్‌స్టాంటైన్ పత్రికలవారితో మాట్లాడుతూ ఈ విషయం ప్రకటించారు. రాజు కాన్‌స్టాంటైన్ ముందుగా సిద్ధం చేసుకొచ్చిన ప్రకటన చదివారు. అయితే ఆయన కార్యక్రమం గురించి వెల్లడించలేదు. "ఏప్రిల్ 21వ తేదీ నాటి పంథాను నేను దాపరికంగా వ్యతిరేకించలేదు. వ్యతిరేకించడమంటే దురదృష్టం జరగడం" అని ఆయన అన్నారు.

"నేను అప్పుడు గ్రీసును విడచి వెళ్ళిపోలేదు. గ్రీసులో వుండి అధికారాలకి వచ్చిన వారిని తిరిగి పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఏర్పాటు చేయవలసిందని ఒప్పించగలనని నేను అప్పుడు ఆశించాను" అని ఆయన వివరించారు.

ఇక్కడకు ప్రవాసిగా వచ్చిన గ్రీసు రాజు బహిరంగంగా ప్రకటన చేయడం ఇదే ప్రథమం.

ఏథెన్స్‌లో సైనిక ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటు విఫలం కావడంతో గ్రీస్ రాజు పదవీచ్యుతుడయ్యాక ఇక్కడకు వచ్చారు.

నెలలు గడచినప్పటికీ సైనిక ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థ పునరుద్ధరణకు బదులు గైకొనకపోవడం. అంతర్జాతీయంగా వ్యతిరేకతను అభివ్యక్తీకరిస్తూ వ్యవహరించడం జరిగిందని ఆయన అన్నారు.

"నేను నా శక్తి మేరకు ప్రయత్నించాను అయితే ఎవరుంది నయ్యాను" అని ఆయన అన్నారు.

"గ్రీసులో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పునరుద్ధరణ నా కర్తవ్యంగా వున్నది. ఈ లక్ష్య సాధనకోసం కృషి చేస్తాను" అని ఆయన అన్నారు.

ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటుకు అధికారంలో వున్న ప్రభుత్వం స్పష్టమైన కార్యక్రమాన్ని ప్రకటించాలని ఆ మేరకు కాన్‌స్టాంటైన్ అదివరకే సలహా తిరిగి స్వీకరించగలనని రాజు కాన్‌స్టాంటైన్ వివరించారు.

రాష్ట్రాలలో మంత్రుల సంఖ్య

పదికి మించరాదన్న సూచనకు పంజాబ్ తిరస్కృతి

చండీగఢ్, డిసెంబరు 21— పన్నెండు పాలనకై రాష్ట్రాలలో మంత్రుల సంఖ్య పదికి మించరాదన్న పరిపాలనా సంస్కరణల సంఘం సిఫారసును పంజాబ్ ప్రభుత్వం తిరస్కరించింది.

ప్రభుత్వ కొలనను అప్పుడప్పుడు విమర్శించి మంత్రుల అభిప్రాయానికి అనుగుణంగా సమస్యలు పరిష్కరించడం తగుతున్న పరిపాలనా సంస్కరణల సంఘం సూచనను కూడా పంజాబ్ ప్రభుత్వం అంగీకరించ లేదు.

ప్రభుత్వ కొలను తరచు మార్చుతూ ఉండడం వల్ల పరిపాలనా సామర్థ్యం దెబ్బ తినగలదని పంజాబ్ ప్రభుత్వం అభిప్రాయ పడింది. వీలయినంత వరకు కొలను మూడుగానే నిర్వహించాలని కూడా పంజాబ్ ప్రభుత్వం తలచుచున్నది.

పరిపాలనా సంస్కరణ సంఘం సిఫారసులను పంజాబ్ ప్రభుత్వం ప్రస్తుతం పరిశీలిస్తున్నది. ప్రతి మంత్రి మూడు నెలలలో వారం రోజుల పాలను తినుకొనాలనే సూచన కూడ ఎంతాలు ప్రభుత్వానికి నచ్చ లేదు.

ఎక్కువ పేరవాన్ని పొందే సివిల్ అధికారుల జీతాన్ని మంత్రులకు ఎక్కువ వేతనాలు ఉండాలనే సూచనను కూడా ఎంతాలు ప్రభుత్వం ఆమోదించలేకుండా వున్నది. ఇతర అధికారులకు ఇచ్చే విధంగానే మంత్రులకు ప్రభుత్వ భవనాలను అద్దెకు ఇవ్వాలని విద్యుత్తు క్రి. వీటి వసూలను [illegible] వీలయినంగా [illegible]

తైదానను చైనా రిపబ్లిక్‌గా పిలవరాదని పీకింగ్ రాడియో కార్పొరేషన్ అది నిలిపివేయడం కొలంబో వార్త

పశ్చిమ బెంగాల్ మంత్రివర్గంలో చేరడానికి కాంగ్రెసు పార్టీ నిశ్చయం

అయితే ఎప్పుడు అనేది పార్లమెంటరీ బోర్డు నిర్ణయించగలదని అతుల్యఘోష్ వెల్లడి

కలకత్తా, డిసెంబరు 21—

పశ్చిమ బెంగాల్ మంత్రి వర్గంలో కాంగ్రెసు తప్పక చేరగలదని అయితే ఎప్పుడు చేరాలనే విషయాన్ని కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు నిర్ణయిస్తుందని ఎ. ఐ. సి. సి. కోశాధికారి శ్రీ అతుల్యఘోష్ గత రాత్రి ఇక్కడ చెప్పారు.

నిన్నరాత్రి ఢిల్లీ నుంచి విమానంలో దిమ్మదమ్ విమానాశ్రయంలో దిగినప్పుడు రాష్ట్ర అసెంబ్లీకి సమావేశమవడానికి అవకాశమున్నదా అన్న ప్రశ్నకు సమాధానంగా తగిన సమయం రాగానే అసెంబ్లీ సమావేశం జరగగలదని శ్రీ అతుల్యఘోష్ చెప్పారు.

స్పీకర్ మూలింగ్ వల్ల ఏర్పడిన పరిస్థితికి ఎటువంటి పరిష్కారం కనుగొనబడిందా అన్న ప్రశ్నకు సమాధానంగా ఇది పరిష్కరించడానికి వీలు లేనట్టి సమస్య ఏమీ కాదని ఆయన అన్నారు.

దానిని పరిష్కరించి అనేక పరిష్కార మార్గాలు కనుగొనబడ్డాయని ప్రస్తుత పరిస్థితి త్వరలో తొలగి పోగలదని ఆయన అన్నారు.

కలకత్తా హైకోర్టులో విచిత్ర చర్య

కొందరు వ్యక్తులు లోనికి ప్రవేశించి కోర్టు నిర్వహణకు విఫలయత్నం

కలకత్తా, డిసెంబరు 21— కలకత్తా హైకోర్టులో నిన్న జస్టిస్ ఎ. ముఖర్జీ, జస్టిస్ ఎ. సి. నేస్వర్లు కోర్టు కార్యకలాపాలను నిర్వహిస్తున్న సమయంలో సుమారు పది మంది వ్యక్తులు పెద్దగా వినాదాలు చేస్తూ కోర్టు గదిలోనికి ప్రవేశించారు. వీరిలో కొందరు [illegible]

వీరు కోర్టు గదిలో ప్రవేశించి కాస్త దూరంలో ఎట్టుకుని జడ్జీలు కూర్చుని వున్న వేదిక పైకి ఎక్కి. జడ్జీల ఎక్కడనే కుర్చీ వేసుకుని కూర్చోనడానికి ప్రయత్నించారు. అంతేకాకుండా వారు తమంతటవారే కోర్టును నిర్వహించడానికి ప్రయత్నించారు.

కోర్టులోవున్న అధికారులు, సిబ్బంది ఈ తప్పుడుపని గ్రహించారు. ఇంతలో పోలీసులు కోర్టులోనికి వచ్చి వారిని అదుపులోకి తీసుకున్నారు.

'లూప్'లను ధరించిన స్త్రీలకు పాండు వ్యాధి

లండన్, డిసెంబరు 21— కుటుంబ నియంత్రణకు స్త్రీలు లూప్ లను వాడడం వల్ల రక్తం తగ్గిపోయి పాండురోగం రాగలదని లండన్‌లోని ఎడింబర్గ్ ఆసుపత్రి చెందిన డాక్టర్లు వెల్లడించారు.

గర్భనిరోధానికి "మాత్రలు" వాడడం ఎక్కువ ప్రమాదకరం కాదని, వాటివల్ల అనారోగ్యం సంభవించవని వారు కనుగొన్నారు.

కుటుంబ నియంత్రణకు "లూప్" లు గాని లేదా "మాత్రలు"గాని వాడిన మొత్తం 210 మంది స్త్రీలను పరీక్షించిన పిదప తమ పరిశీలన ఫలితాలను వారు విడుదల చేశారు. శరీర స్వభావం లూప్‌లకు అనుగుణంగా వుండకపోవడం లేదని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.

పార్లమెంటు సంఘం సమావేశం నుంచి సభ్యుని వాకౌట్

కార్యకలాపాలు హిందీలో జరుపుతున్నందుకు నిరసనగా

న్యూఢిల్లీ, డిసెంబరు 21— పార్లమెంటుకు చెందిన వ్యవసాయ సంబంధ శాసన సంఘం సమావేశం కార్యకలాపాలు హిందీలో జరుగుతున్నందుకు నిరసనగా డి. ఎం. కె. సభ్యుడు శ్రీ వి. కృష్ణమూర్తి సమావేశం నుంచి వీళ్ళ వాకౌట్ చేశారు.

పత్రికలు హిందీలో చేసిన ప్రసంగాలను ఇంగ్లీషులోకి అనువాదం చేసి ఏర్పాటు చేయాలని అయన ఆహార, వ్యవసాయశాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్‌ను కోరినట్టు తెలుస్తున్నది.

తాను దాదాపు 15 నిమిషాల నుంచి సమావేశంలో వున్నానని అయినా ఒక్క ముక్క కూడా తనకు అర్థం కాలేదని అయన మంత్రికి చెప్పాడు.

సమావేశ కార్యక్రమాలు హిందీలో నిర్వహించాలని ముందుగా నిర్ణయం జరిగిందని శ్రీ జగ్‌జీవన్‌రామ్ అయనకు చెప్పారు.

శ్రీ కృష్ణమూర్తి తన కాగితాలు తీసుకొని "నేను వెళ్ళిపోతున్నాను. మీరు మీ సమావేశాన్ని జరుపుకొనండి" అంటూ వెళ్ళిపోయారు.

ఉపరి ప్రణాళికతో సైప్రస్ స్పీకర్ భేటీ

న్యూఢిల్లీ, డిసెంబరు 21— సైప్రస్ ప్రతినిధుల సభ అధ్యక్షుడు క్లాప్‌కాస్ క్లైరైడ్స్ నిన్న ఆదయం ఇక్కడకి వచ్చారు. అయిన ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని లోకసభ స్పీకర్ శ్రీ సంజీవరెడ్డిని కలుసుకున్నారు.

క్లైరైడ్స్, ఆయన భార్య, కూతురు న్యూఢిల్లీ మ్యూజియం, వైనపరి మ్యూజియం, రాష్ట్రపతి భవనాలను సందర్శించారు. రాజ్యసభ, లోకసభ చర్చలను కూడా అయన తిలకించారు. అయిన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ, పార్లమెంటు వ్యవహారాల మంత్రి డాక్టర్ రామ్ సుభగ్ సింగ్ గారలను కూడా కలుసుకొని సంప్రతింపులు జరుపుకున్నారు.

పశ్చిమజర్మనీనుంచి అమెరికా సైన్యం ఉపసంహరణ

వాషింగటన్, డిసెంబరు 21— పశ్చిమ జర్మనీ నుంచి అమెరికా 35 వేల మంది సైనికులను, వంద విమానాలను వచ్చే ఏప్రిల్‌లో ఉపసంహరిస్తుందని నేడు ప్రకటించడం జరిగింది.

ఈ మేరకు నిర్ణయం తదనంతర మేనెలలో జరిగినప్పటికి నేడు వివరాలను ప్రకటించడం జరిగింది.

తూర్పు రైల్వే సీల్దా సెక్షనల్ రైలు దుర్ఘటన

బాంబులు విరిసిన ఫలితంగా రెండు పెట్టెలు దగ్ధం

కలకత్తా, డిసెంబరు 21— తూర్పు రైల్వేకు చెందిన సీల్దా సెక్షన్‌లో కాంతి పూరకు వెళ్ళవలసిన లోకల్ ట్రైన్‌లో గత రాత్రి సుమారు 11.00 గంటలకు బాంబు ప్రేలుడు జరిగి వెనుకభాగంలోని రెండు పెట్టెలు తగులబడిపోయాయి.

బెర్హంపూర్ స్టేషన్‌నుంచి రైలు బయలుదేరగానే కొందరు దుర్మార్గులు దాని మీద బాంబులు విసరివేసిన ఫలితంగా ఈ దుర్ఘటన జరిగింది.

[illegible] రైలు [illegible] దాడి త్రిప్పి కొనడానికి రివాల్వర్ మోతలు టాంకులను, యుద్ధ విమానాలను వాడినట్టు పాత వార్త.

మణిపూర్ సబ్‌డివిజన్‌లో సంఘర్షణ

ఇంఫాల్, డిసెంబరు 21— నాగనిద్రోహాలకు, మణిపూర్ రైఫిల్స్ మధ్య నిన్న జరిగిన ఒక సంఘర్షణలో ఒక సిపాయి మరణించాడు.

పెక్కుమంది నాగనిద్రోహులు మరణించారు. మణిపూర్ సబ్‌డివిజన్‌లో ఈ సంఘర్షణ జరిపినట్లు పత్రికాసమీప వర్గాల ద్వారా తెలియవచ్చింది.

తప్పిపోయిన మరొక సిపాయి ఆ తర్వాత శిబిరానికి సురక్షితంగా తిరిగివచ్చాడు. అతని వద్ద రైఫిళ్ళు, మందుగుండు సామాగ్రి తాను వదలకోవించబోనని అయన అన్నారు.

పశ్చిమ బెంగాల్ పరిస్థితులు

ప్రధానికి ఎం. పి. బృందం నివేదన

న్యూఢిల్లీ, డిసెంబరు 21— యునైటెడ్ ఫ్రంట్ మంత్రివర్గం రద్దు తర్వాత పశ్చిమ బెంగాల్‌లో నెలకొనియున్న పరిస్థితులను వ్యక్తంగా పరిశీలించవచ్చిన పార్లమెంటు సభ్యుల బృందం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకుంటుంది. ఈ బృందం ప్రస్తుత పరిస్థితులను వివరించారు.

ప్రధానిని కలసిన వారిలో శ్రీయుతులు హిరేన్ ముఖర్జీ, జ్యోతిర్మయ బసు, బ్రజేష్ సిన్హా వున్నారు.

యుఎస్ రాజధానిపై రాయి విసిరి దాడి త్రిప్పి కొనడానికి రివాల్వర్ మోతలు టాంకులను, యుద్ధ విమానాలను వాడినట్టు పాత వార్త.

భద్రతా సంఘంలో వియత్నాంపై చర్చ

వచ్చే సంవత్సరంలో ప్రెసిడెంట్ జాన్సన్ నిర్ణయం గైకొనగలరని గోల్డ్‌బర్గ్ వెల్లడి

న్యూయార్క్, డిసెంబరు 21—

భద్రతా సంఘంలో వియత్నాం సమస్యను ఈ నెలలో చర్చించాలని అమెరికా ప్రతిపాదించే ప్రశ్న లేదని అమెరికా ప్రతినిధి ఆర్థర్ గోల్డ్‌బర్గ్ నిన్న స్పష్టపరిచారు.

వియత్నాం సమస్యను భద్రతాసంఘంలో చర్చించే విషయం వచ్చే సంవత్సరం ప్రెసిడెంట్ జాన్సన్ నిర్ణయిస్తారని గోల్డ్‌బర్గ్ తెలిపారు.

"వియత్నాం సమస్యకు శాంతియుత పరిష్కారం సాధించడంలో ఐక్యరాజ్య సమితి కూడా ప్రముఖ పాత్రను నిర్వహించాలని కాను సంకల్పించాను అయితే తన ప్రయత్నాలను వేరువేరుగా కొనసాగించాలని అయన పత్రికల వారితో మాట్లాడుతూ అన్నాడు.

వియత్నాం యుద్ధాన్ని లావోస్, కంబోడియాలకు కూడా విస్తరింపచేయాలని విషయంలో అమెరికా ఇంకా పైగాన్ నిర్ణయం దృష్ట్యా భద్రతా సంఘంలో వియత్నాం సమస్యను గురించి చర్చించాలని ప్రతిపాదించడం జరగగలదా అని అడిగిన ప్రశ్నకు అయిన జవాబు యివ్వలేదు. ఐతే అట్టి ప్రతిపాదనను అయిన త్రోసిపుచ్చ లేదు.

భద్రతా సంఘంలో పీకింగ్‌కు స్థానం వుండాలనే అమెరికా వాదనకి, వియత్నామ్ సమస్య విషయంలో సమితి కూడా జోక్యం కలుగజేసుకోవాలనే ప్రతిపాదనకు సైద్ధాంతికంలేదని అయిన అన్నారు.

వియత్నాం సమస్యపై జరిగే చర్చలో పీకింగ్ వాళ్లనవచ్చునని అయిన అన్నారు.

వియత్నాంలో శాంతి స్థాపన విషయంలోను, సంప్రతింపులపరంగాను పైగాన్ ప్రభుత్వంపై హేతుబద్ధతను వుంచుతూ, తూర్పు ఏషియా పట్ల తన దృక్పథాన్ని సంప్రతింపులు జరపడం ద్వారా తప్పులు గైకొనాలని కెనడా ఇంటర్వ్యూలో ప్రెసిడెంట్ జాన్సన్ పేర్కొన్నారు. ప్రెసిడెంట్ జాన్సన్ ప్రకటనలో సమితికి ఎట్టి స్థానం కల్పించడంలేదని అనేక మంది అమెరికన్ విశ్లేషకులు అభిప్రాయం వెల్లడించారు.

ఈ వాదనకు శ్రీ గోల్డ్‌బర్గ్ అమోదించ లేదు.

వియత్నాం సమస్య వున్నప్పటికి సమితి గణనీయమైన అభివృద్ధిని పొందినదని, అణ్వస్త్ర వ్యాప్తి నిరోధం ఒప్పందం, రోదసీ యాత్రికులను రక్షించే ఒప్పందం విషయంలో ఈ అభివృద్ధి స్పష్టంగా వ్యక్తమయినదని గోల్డ్‌బర్గ్ అన్నారు.

ఈ ఒప్పందాలను అంగీకరించడానికి రష్యాకు వియత్నాం సమస్య అవరోధంగా లేదని అయిన అన్నారు.

దక్షిణ వియత్నాంలో పిడికి సైనికదళ కృషి పేరాలని ప్రెసిడెంట్ జాన్సన్ అన్నారు.

అన్నంతవరకు వియత్నాం సమస్య పోరాటాన్ని కొనసాగించగలరని అమెరికా ప్రెసిడెంట్ స్పష్టపరిచారు.

వియత్నాంగ్ అధినేత హో చి మిన్ లతో జరిగిన జాతీయ విముక్తి సంఘటన ప్రెసిడెంట్ స్పష్టపరిచారు.

వియత్నాంలో ప్రాంతాలలో జరిగిన జాతీయ విముక్తి సంఘటన ఎదిన జాతీయోత్సవం సందర్భంలో ప్రెసిడెంట్ గియెన్‌హువా ఈ విషయం స్పష్టపరచినట్టు హనోయిలో విడుదలచేసిన ప్రకటన ద్వారా తెలియవచ్చింది.

అమెరికా దూకుడుతనం, ఏకపక్షపైనిక తీర్మాలు కొనసాగినంతకాలం ప్రజలపోరాటం ప్రకటనలు కొనసాగగలదని అయిన అన్నారు.

మాస్కో పైఖరి

వియత్నాంలో శాంతి ప్రతిపాదనలను తాము పూర్తిగా సమర్థిస్తున్నట్టు రష్యా ఉన్న ఎండించింది. వియత్నాం యుద్ధం అంతమొందించడానికి ప్రెసిడెంట్ జాన్సన్ సూచించిన ప్రతిపాదనను రష్యా తీవ్రంగా విమర్శించింది.

చర్చలవియత్నాం జాతీయ విముక్తి సంఘపక్షాన వాయిదాలకు రష్యా సంపిన సందేశంలో మాస్కో పైఖరి వెల్లడయినది.

ప్రెసిడెంట్ జాన్సన్ కాన్బెరా ఆగమనం

కాన్బెరా, డిసెంబరు 21— పార్లమెంటు ప్రధాని హెరాల్డ్‌హోల్ట్ మృతికి సంతాపం తెలియజేసేందుకు వాళ్లనడానికి ప్రెసిడెంట్ జాన్సన్ నేటి ఉదయం ఇక్కడకు ప్రత్యేక విమానంలో వచ్చారు.

అమెరికాకు సర్వాధికారుడైన మిత్రుడుగా హెరాల్డ్ హోల్ట్‌ను ప్రెసిడెంట్ జాన్సన్ అభివర్ణించారు.

ఆస్ట్రేలియా గవర్నరు జనరల్ సర్ రిచర్డ్ కాసీ, ఆస్ట్రేలియా ప్రధాని జాన్ గోరెన్ ప్రెసిడెంట్ జాన్సన్‌కు విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు.

"నేను విషాదహృదయంతో 'కయా' తలో వచ్చాను" అని ప్రెసిడెంట్ జాన్సన్ అన్నారు.

మరణించిన [illegible] పరిస్థితి [illegible] ప్రసంగంలో వెంకోనడానికి హెరాల్డ్ హోల్ట్ [illegible] కృషి చేశారని ప్రెసిడెంట్ జాన్సన్ అన్నారు.

ఆహార విషయంలో ఆశావహమైన మార్పు

ఈ ఏడాది దేశంలో పుష్కలంగా పంటలు పండినట్టు శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఉద్ఘాటన

రైతులకు ప్రోత్సాహకరమైన ధరల నిర్ణయానికి సమర్థన

న్యూఢిల్లీ, డిసెంబరు 21—

దేశంలో ఈ సంవత్సరం పంటలు సుభిక్షంగా ఉన్న దృష్ట్యా వచ్చే సంవత్సరం మన ఆహార పరిస్థితి సంతృప్తికరంగా ఉండగలదని కేంద్ర ఆహార మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నిన్న ఇక్కడ ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

70 లక్షల టన్నుల ఆహార ధాన్యాన్ని ప్రోక్యూర్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలు గట్టి కృషి చేయడం కూడ శ్రీ జగజీవన్‌రామ్ ఆశాభావానికి ఒక ముఖ్య ఆధారంగావుంది.

రాష్ట్రాల కొరకు ప్రత్యేక ఆహార మంత్రిత్వశాఖ వుండాలని విధానాన్ని కొనసాగిస్తూ గత యిరు మంత్రుల సమావేశం చేసిన నిర్ణయం నిల్వలను పెంచడానికి ఉద్దేశించి నట్టదని అయిన అన్నారు. ప్రొక్యూర్‌మెంటును ఎక్కువ చేయడానికి కూడా అది అవసరమని అయిన అన్నారు.

ఆహారధాన్యాల రవాణాపై నియంత్రణ తదితర కంట్రోళ్ళు కేంద్ర ప్రభుత్వానికి కావు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినంతవరకు సైద్ధాంతిక దౌర్బల్యం ఎంతమాత్రం కొదవ కేంద్ర ఆహారమంత్రి అయినారు.

దేశ ప్రజలనుద్దేశించి ఆలిండియా రేడియోలో ప్రసంగిస్తూ శ్రీ జగజీవన్‌రామ్ ఈ విషయాన్ని వెల్లడించారు.

గత సంవత్సరం పూర్తయిన విషయాన్ని సమీక్షించడంలో కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వాలు హృదయపూర్వకంగా సహకరించినందుకు శ్రీ జగజీవన్‌రామ్ కృతజ్ఞత తెలియజేశారు.

ఆహార సమస్యకు సంబంధించి సంతర్పరకు రాజకీయాలను విస్తరించినందు వల్లనే అది సాధ్యమైందని కేంద్ర ఆహార మంత్రి అన్నారు.

ఆహార సమస్యను జాతీయ సమస్యగా పరిగణించడం జరుగుతుందని దీనికి సంబంధించి రాజకీయాలకు ఎట్టి ఆస్కారం లేదని అయిన అన్నారు.

కొన్ని రాష్ట్రాలలో వచ్చిన రాజకీయ మార్పులు ఆహార విధానాన్ని రూపొందించడానికి ముఖ్యమంత్రుల సమావేశానికి అవరోధం కలిగించ లేదని అయిన అన్నారు. ఇప్పటివరకు జరిగిన ముఖ్యమంత్రుల సమావేశాలకంటె ఇటీవల జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో కొంత అభివృద్ధి కనబడిందని శ్రీ జగజీవన్‌రామ్ అన్నారు. ఎప్పుడూ ఆహారమండలాల కొనసాగింపును వ్యతిరేకించేవిధంగా రాష్ట్రాలు కూడా ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా మండలాలను అంగీకరించాయి అయిన అన్నారు.

ఆహార ధాన్యాలకు లాభదాయకమైన, ప్రోత్సాహకరమైనధరలనునిర్ణయించే నిర్మాణాత్మకమైన విధానాన్ని చేపట్టడానికి రైతుల నుంచి కూడ మంచి ప్రోత్సాహం లభించిందని అయిన అన్నారు.

ఆహార ధాన్యాలకు ఈ పరిస్థితులలో ప్రోత్సాహకరమైన ధరలను నిర్ణయించక పోయిన పక్షంలో పంటభవ్య భవిష్యత్తులో ఆహారవిషయంలో స్వయంసమృద్ధి సాధించాలనే లక్ష్యానికి నష్టం వాటిల్లగలదని అయిన అన్నారు.

ఒక సంవత్సరంలో అధికోత్పత్తి సాధించబడిన పిమ్మట మళ్ళీ గతసంవత్సరం ధరలను నిర్ణయించాలనే వాదన ఒకటి వుందని అయిన అన్నారు.

అయితే దీనివల్ల జరిగే నష్టం తనకు తెలుసునని అయిన అన్నారు. ఆందోళన వ్యవసాయోత్పత్తుల ధరల స్థిరీకరణ పథకాలు చేపట్టి నిల్వలను మరికొన్ని వాటిధరలు పెంచడానికి తాను వకాలత్తు చేయబోనని అయిన అన్నారు.

రైతులకు లాభదాయకంగా వుండేధరలు నిర్ణయించవలసిందని ముఖ్యమంత్రులు కూడా ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారని అయిన అన్నారు.

మా రేడియోకు క్రొత్త లైసెన్సు పొందమని

మీకు గుర్తుచేస్తున్నాము

* పోస్టాఫీసులో జనసమ్మర్దము ఎక్కువ కాక ముందే త్వరపడండి.
* జనవరి 31వ తేదీ తర్వాత మీ క్రొత్త లైసెన్సుకు అదనపు డబ్బు చెల్లించవలసి వస్తుంది.

క్రొత్త లైసెన్సు, మూడు నుండి ఐదేళ్ళ వరకు పొందారంటే, ఓడు చెలించవలసిన డబ్బులో తగింపు వుంటుంది. మీరు ఇ కొక వూరికి బదిలీ అయివుంటే, మీ లైసెన్సును మార్పించుకొని, క్రొత్త లైసెన్సు ఇప్పుడే పొందండి.

భారత తంతి తపాలా శాఖ

DAVP 67/345

తొలి ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ

ప్రభుత్వంచే నిర్మించబడిన ఏడంగా ఆయా తేదీనుండి అయ నెలలపాటు విశాఖపట్నం పోర్టుపద్ద గస్సురాపర్సీ మరియు/లేదా బరన్ హూస్ కొనుగోలు మరియు తిరివేయుటకు కర్ణాటకల్ల నియామకమునకు రీజియనల్ డైరక్టరు (ఆహారం) వదనన్ రెజియన్ కార్యాలయం, నెం. 85 హడ్సోన్ రోడ్డు ఎగ్రాస్.6 9.1 66 మరకు పెండ్లు కొనుచున్నాడు. పెట్టు పెడుచు పారం వెలరూ 4/.. మిగతా వివరములకు ఇండియన్ ట్రేడ్ జర్నల్ 20.12.67 చూడండి.

davp-537 (129) / 67.

వర్గీకృత ప్రకటన

ప్రకటన

అటో ప్రైవాన్సింగు కంపెనీ,
మైలవరం, కృష్ణాజిల్లా.

30-12-67 తేదీ సాయంత్రం 4 గంటలకు కంపెనీ ఆఫీసువద్ద 1964 మాడల్, ఫోర్ లారీ, A P. G. 4668 వేలం వెయబడును. అమ్మకపు నిబంధనలు ఆఫీసులో మేనేజరుగారివద్ల తెలుసుకొనవచ్చును.

పశ్చిమ బెంగాల్ పరిస్థితులు

ప్రధానికి ఎం. పి. బృందం నివేదన

న్యూఢిల్లీ, డిసెంబరు 21— యునైటెడ్ ఫ్రంట్ మంత్రివర్గం రద్దు తర్వాత పశ్చిమ బెంగాల్‌లో నెలకొనియున్న పరిస్థితులను వ్యక్తంగా పరిశీలించవచ్చిన పార్లమెంటు సభ్యుల బృందం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకుంటుంది. ఈ బృందం ప్రస్తుత పరిస్థితులను వివరించారు.

ప్రధానిని కలసిన వారిలో శ్రీయుతులు హిరేన్ ముఖర్జీ, జ్యోతిర్మయ బసు, బ్రజేష్ సిన్హా వున్నారు.

నల్గురు జపనీస్ జాలర్ల విడుదలకు నిర్ణయం

టోక్యో, డిసెంబరు 21— రష్యా ప్రాంత జలాలలో ప్రవేశించినందున ఈ సంవత్సరం ప్రారంభంలో అరెస్టు చేసిన నల్గురు జపాన్ జాలరులను, వారిదేశపు పడవల లోపలి భాగాలు త్వరలో విడుదల చేయడానికి సోవియట్ ప్రభుత్వం సంకల్పించింది.

యుఎస్ రాజధానిపై బాంబుదాడి [illegible] రాయలిస్టు ప్రైవేటు సంస్థలు ఎడ్డ ఎడ్డ దాడులు జరపనున్నట్టు పాత వార్త.

రుచికి ఆరోగ్యానికి ఆనందానికి శ్రేష్ఠతకు

* ప్రసిద్ధిచెందిన ఆశోకా కాఫీ పొడి *

ఎల్లప్పుడు మా ఆశోకా కాఫీ పొడినే వాడండి

తయారుచేయువారు: ఫోను నెం: 2453, ఇంటి ఫోను నెం: 4247

ఆశోకా కాఫీ వర్క్స్,
ఆశోకా కాఫీ హౌసు,
మెయిన్ రోడ్డు :: విశాఖపట్నం — 1.

టెండర్లు కోరబడుచున్నవి

నేషనల్ సీడ్సు కార్పొరేషన్ వారి మేలురకపు విత్తనములను, ఈ క్రింద ఉదహరించిన పథకములను, రవాణా చేయుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

1. యస్. యస్. పి గోడౌన్ "సిమెంట్ ఫ్యాక్టరీ" దగ్గరనుంచి — — } రైల్వే స్టేషనుకు తదితర గోడౌన్లకు
2. గన్నవరం యస్.యస్.పి ప్రాసెసింగ్ ప్లాంట్ నుంచి — — } విజయవాడ రైల్వే స్టేషన్.

ముగింపు తేదీ — డిశంబరు 26, 1967.

యమ్.వి.యస్. శాస్త్రి
(రీజనల్ మేనేజర్)

వీగల్ ఇంజన్లు



అత్యుత్తమ శక్తితో మూడు సైజులలో చిన్న ఇంజన్లు
2 హెచ్. పి. & 4 హెచ్. పి. & 7 హెచ్. పి
ప్రతి అవసరానికి మరియు తక్కువ బరువుగల ఇంజన్
70 సిసి హెచ్.పి 6000 ఆర్.పి.ఎం.
నాలెజ్ ప్రేయర్సు
తయారు చేయువారు
వీగల్ ఇంజన్స్ & ఇంజనీరింగ్ లిమిటెడ్
31 చిత్తరంజన్ ఎవెన్యూ, కలకత్తా—12.
డీలర్స్: M/S ఆర్. ఆర్. ఎజన్సీస్—ఏలూరు రోడ్డు, విజయవాడ-2.

భీమేశ్వర వ్యవసాయ క్షేత్రం
-వాకాడులో ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు, డిసెంబరు 21 — వాకాడు మండలానికి సంబంధించిన శ్రీ వేదుమల్లి బాలకృష్ణారెడ్డి, మండల సభ్యులకు ప్రత్యేకంగా శ్రీ సర్వారెడ్డి మండలేశ్వరుడి వద్ద మాట్లాడి కొంత భూమిని కొని వ్యవసాయానికి యోగ్యమైనదే రీతిగా మరమ్మతులు చేసిన భీమేశ్వర వ్యవసాయ క్షేత్రంలో ఉపరితల మొక్కల నాటి దానికి మున్న ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వైస్ ఛాన్సలరు డాక్టరు ఎం. వి. రామనరావు, జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ ఎస్. మండలేశ్వరరెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి దివ్యాటి డైరెక్టరు శ్రీ ఎ. సుబ్బరాజు, జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ శ్రీ ఎం. మల్లయ్య, ప్రముఖులు, పరిసర గ్రామ రైతు సమితులు సభ్యులు, మామిడి, సపోటా మొదలయిన మొక్కలను కూడా నాటారు.

గూడూరు కొండపైనున్న శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయానికి దగ్గరగా, కొండపై వైపున స్వస్థలమని ప్రకృతివనాన్ని ఈ భీమేశ్వర వ్యవసాయ క్షేత్రం భాగంలో శ్రీ ఎస్. బాలకృష్ణారెడ్డి, టాటా కంపెనీలో దున్నుతించేస్తాడు నాళ్ళకు అడ్డంగా అగిలి దొరికిన 2½ అడుగుల ఎత్తు మేశ్వర పగహం 1½ అడుగుల ఎత్తు నాగ ప్రత్యేక పగహాలను క్షేత్ర ప్రారంభోత్సవానికి వచ్చిన వందలాది గ్రామీణ రైతులు తిలకించారు.

డాక్టరు వి. వి. రామనరావు ఆధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవం సభలో పెక్కుమంది ప్రముఖులు శ్రీ బాలకృష్ణారెడ్డి ధాన్యాన్ని, సేంద్రియ ఎరువులను, ఎరువులను కొనియాడుతూ ఈ భీమేశ్వర వ్యవసాయ క్షేత్రం అభివృద్ధిపథంలో మహోన్నత స్థాయికి రావలెనని ఆకాంక్షించారు.

కృష్ణాజిల్లాలో రాజాజీ జన్మదినోత్సవాలు

విజయవాడ, డిసెంబరు 21 — ఇటీవల కృష్ణాజిల్లా గన్నవరం మండల స్థానం వద్ద బియోజ వర్గం వ్యవసాయ ప్రధాన పార్టీ ఆధ్వర్యాన రాజాజీ 90వ జన్మదినోత్సవం జరిగి నది బహిరంగ సభకు స్థానిక న్యాయవాది శ్రీ మొవ్వా హనుమంతరావు ఆధ్యక్షత వహించారు. బియోజకవర్గం పార్టీ అధ్యక్షులు బొబ్బా భూపేంద్రనాథ్ స్వాగతం చెప్పారు. రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ముదిగొండ ఎల్లమారాయణ రాష్ట్ర కార్యవర్గం సభ్యులు శ్రీ ఎన్. వీరాచారి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. వెంకటేశ్వరరెడ్డి ఉపన్యసించారు. బియోజకవర్గం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ గొగినేని లక్ష్మణరావు తండిన సమర్పణతో సభ ముగిసింది.

ముస్తాబాద

గన్నవరం బియోజకవర్గంలోని ముస్తాబాదలో రాజాజీ జన్మదినోత్సవం బహిరంగ సభను బొబ్బా భూపేంద్రనాథ్ ఆధ్యక్షత వహించారు. శ్రీ ముదిగొండ సత్యనారాయణ, శ్రీ ఎన్. వీరాచారి మాట్లాడారు.

కూచిపూడి

కృష్ణాజిల్లా కూచిపూడిలో రాజాజీ జన్మదినోత్సవ సభకు కీ. ఎలమర్తి పాణ్డురంగారావు అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యే గొరెపాటి వెంకటసుబ్బయ్య, శ్రీ గొరెపాటి వెంకటసుబ్బయ్య, శ్రీ పెద్దయ్యి యిచ్చిన అర్థనైజింగ్ కార్యదర్శి శ్రీ ఎం. రామమూర్తి, ఎమ్మెల్యే విట్ వారి ఆధ్యక్షతన శ్రీ కొల్లిపర ధర్మరాజు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. వెంకటేశ్వర రెడ్డి ప్రసంగించారు.

కపిశేశ్వరపురం

ఉయ్యూరు బియోజకవర్గం కపిశేశ్వరపురంలో రాజాజీ జన్మదినోత్సవం సందర్భంగా జరిగిన బహిరంగ సభకు శ్రీ కొల్లిపర ధర్మరాజు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు గొరెపాటి వెంకటసుబ్బయ్య, ఎం. రామమూర్తి, ఎన్. వీరాచారి, ఎ. వెంకటేశ్వరరెడ్డి ఉపన్యసించారు. శ్రీ కాసనేని వెంకటేశ్వరరావు స్వాగతం చెప్పారు. శ్రీ పి. కోటయ్య దీక్షితులు వందన సమర్పణతో సభ ముగిసినది.

గుంటుపల్లి

మైలవరం బియోజకవర్గం గుంటుపల్లిలో రాజాజీ జన్మదినోత్సవం శ్రీ వెనుగోపాల స్వామి ఆలయంలో జరిగినది నిర్వహించగా గొగినేని లక్ష్మయ్య, గ్రామపెద్దలు, పిల్లలు అనేకమంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నరసరావుపేటలో మార్కెట్టు భవనాలు
మంత్రిచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసరావుపేట, డిసెంబరు 21 — రాష్ట్ర మునిసిపల్ వ్యవహారాలు, అటవీ గృహ నిర్మాణ శాఖల మంత్రి శ్రీ నల్లపాటి వెంకట రామానాయుడు మొన్న ఇక్కడ దా 49 వేల వ్యయంతో నిర్మించిన బాలికపాడూరు మార్కెట్టు భవనాలను ప్రారంభోత్సవం చేశారు. బహిరంగ సభకు జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ ఎం. వాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

శ్రీ టి. రామకోటయ్య, శ్రీ కె. కాశీనాథరావు, మహమ్మద్ మొయిద్దీన్ శ్రీ ఎస్. కోటిరెడ్డి ప్రసంగిస్తూ పట్టణం అభివృద్ధి చెందుతున్న కొద్దీ పరిపాలనకు మునిసిపాలిటీ ఆదాయం పెంపుదలకు స్పెషల్ ఆఫీసరు తయారు చేసిన ప్రతికాల నిర్వహణకు ప్రభుత్వం సహాయం చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేస్తూ, స్పెషల్ ఆఫీసరు కార్యదక్షత, పరిపాలనలో కనబడుతున్న శ్రద్ధా పటుత్వం ప్రశంసించారు. మునిసిపల్ స్పెషల్ ఆఫీసరు, సెక్రటరీ శ్రీ ఇ. రామచంద్రరావు మునిసిపాలిటీ ఆర్థిక పరిస్థితి, పడుతున్న ఇబ్బందులు వివరించారు.

పురపాలక సంఘం ఉద్యోగ బృందం, మునిసిపల్ హైయర్ సెకండరీ స్కూలు ఉపాధ్యాయ సంఘం, ప్రాథమిక, అప్పర్ ప్రైమరీ స్కూలు ఉపాధ్యాయ సంఘాల తరపున, పట్టణం పౌరవ్య తిదారుల సంఘం, తదితర సంస్థల తరపున మంత్రికి వినతి పత్రాలను సమర్పించారు. మంత్రి పత్రాలలో పేర్కొనిన కోర్కెలపట్ల తమ సానుభూతిని వెల్లడిస్తూ సహాయం చేయడానికి వాగ్దానం చేశారు.

శ్రీ ఎస్. శ్రీనివాసరెడ్డి అభివందనం లతో సభ జయప్రదంగా ముగిసినది.

మార్కాయిడ్ వర్తక సంఘం మేనేజరు శ్రీ కోవూరు రామకృష్ణయ్య మంత్రి గౌరవార్థం మార్కెట్టు ఆవరణలో విందు చేశారు.

"సాహితీ పీఠం"
నిడుబ్రోలులో స్థాపన

నిడుబ్రోలు, డిసెంబరు 21 — ఇటీవల ఇక్కడి "విద్యాపోషక" శ్రీ పాములపాటి బుచ్చినాయుడు అధ్యక్షులుగా "సాహితీపీఠం" అనే సంస్థను స్థాపించారు. పండితులు, కవులు, రచయితలు, విమర్శకులు, పెద్దలను ఆహ్వానించి సాహిత్య, భాషీయ విషయాల గురించిన గోష్ఠులను నిర్వహించవలెనని వీరు నిర్ణయించారు.

కొన్ని సాహిత్యవ్యాసాల సంకలన గ్రంథాలను వెలువరించవలెనని కూడా వీరు నిర్ణయించారు.

వచ్చే నెల 13, 14వ తేదీలలో సంక్రాంతి సందర్భంగా రెండు రోజుల పాటు స్థానిక పి. టి. ఎస్. కాలేజీ ఆడిటోరియంలో సాహిత్య సభలు జరపడానికి నిశ్చయించారు.

హైస్కూల్ దశలో నిర్బంధంగా హిందీ అధ్యయనం
తిరుపతి సభలో శ్రీ అనంతశయనం అయ్యంగార్ సూచన

తిరుపతి, డిసెంబరు 21 — హైస్కూలు దశలో సంస్కృత భాషను అభ్యసించడం మొత్తం దేశంలో కర్యంగం చేయాలని బిహార్ మాజీ గవర్నరు శ్రీ ఎం. అనంతశయనం అయ్యంగారి మొన్న ఇక్కడ సూచించారు.

కేంద్రీయ సంస్కృత విద్యా పీఠం స్వర్ణోత్సవంలో ప్రసంగిస్తూ శ్రీ అనంతశయనం అయ్యంగార్ పైవిధంగా అన్నారు.

భారతీయ సంస్కృతికి సంస్కృతం మూలమని, సంస్కృత భాష దేశాన్ని సమైక్యం చేయగలదని శ్రీ అయ్యంగార్ అన్నారు.

అన్ని భారతీయ భాషలు సంస్కృత భాష నుంచే ఆవిర్భవించాయని ఆయన అన్నారు.

ఉపాసంచిలో డబ్బు అపహరణ
నిజామాబాద్‌లో సప్రాసీ అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నిజామాబాద్, డిసెంబరు 21 — రుద్రూరు నుంచి నిజామాబాద్ ఆర్. టి. సి. బస్సు దారా రాపంపిన డబ్బు నిండిలోనుంచి రు. 2400 అపహరించిన, ఆర్. టి. సి. డిపో సప్రాసీ బాబును స్థానిక పోలీసులు అరెస్టుచేసి, దొంగిలించిన సొమ్ము నుంచి కొద్దిభాగాన్ని, మిగిలిన డబ్బుతో కొన్న వస్తువులను స్వాధీనపరుచుకొని, దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

పోస్టాఫీసుల సూపరింటెండెంటు శ్రీ వి. గోపాలకృష్ణ యాదవ్, సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఆనందరావు వెనువెంటనే విచారించి, శ్రద్ధ తీసుకొనడంవల్ల దొంగ పట్టుబడినవి దాస్తున్నారు.

ఛాంబర్ ఆఫ్ కామర్స్
భీమవరంలో నూతన కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భీమవరం, డిసెంబరు 21 — స్థానిక కడపటన వర్తకుల అసోసియేషను వారు మొన్న సమావేశమై ఈ కింది కార్యనిర్వాహక వర్గాన్ని ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: శ్రీ ఎహెచ్. శ్రీరామమూర్తి, కార్యదర్శి: శ్రీ కలిగట్ల నరసింహమూర్తి, సహాయకార్యదర్శి: శ్రీ దువ్వా వెంకటలక్ష్మీశ్వరరావు, కోశాధికారి: శ్రీ చింతలపాటి రామరాజు.

ఈ కింది సభ్యులను ఛాంబరు అన్ కామర్సుకు ప్రతినిధులుగా ఎన్నుకొన్నారు: సర్వశ్రీ ఎహెచ్. శ్రీరామమూర్తి, కలిగట్ల నరసింహమూర్తి, దువ్వా వెంకట కామేశ్వరరావు, పుప్పలపాటి సత్యనారాయణరాజు, శ్రీ వంకాయల కోటేశ్వరరావు.

భీమవరంలో ప్రముఖ షరాబు వ్యాపారి కాలధర్మం

భీమవరం, డిసెంబరు 20 — స్థానిక ప్రముఖ షరాబు వ్యాపారి, బంగారు, వెండి పేరు పరిచయాలు శ్రీ కొమర్రి పెద్దమాణిక్యం 18వ తేదీ ఉదయం తమ నివాసంలో కాలధర్మం చెందారు. ఈయన వయస్సు 75 సంవత్సరాలు. భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు వున్నారు. ఈయన మృతికి సంతాప సూచకంగా మొన్న పట్టణ లోని బంగారు, వెండి వ్యాపారస్థులు తమ దుకాణాలను మూసివేశారు.

ఆకాశవాణి

శనివారం, డిసెంబర్ 23

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, సుప్రభాతం. 6-10 కీర్తనలు. శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం. 6-40 ఆంగ్లంలో వార్తలు. 6-45 సూక్తిముక్తావళి. 6-50 జయదేవులు. 6-55 చిరామ సంగీతం. 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీతశిక్షణ 7-30 పాలపిల్లి. 8-00 ఆంగ్లంలో వార్తలు. మ॥ 12-20 చిరామసంగీతం. 12-30 కార్మికుల కార్యక్రమం. 1-00 వాద్యబృందం. 1-30 ఆంగ్లంలో వార్తలు. 1-50 తెలుగులో వార్తలు. సా॥ 5-50 స్థానిక ప్రకటనలు. 6-00 ఆంగ్లంలో వార్తలు. 6-05 ప్రాంతీయ వార్తలు. 6-15 క్రీస్తు భజనావళి. 6-30 సంగీతం. 7-00 తెలుగులో వార్తలు. 7-15 పంచదీపములు. 7-45 సంగీతోత్సవము. 8-00 రేడియో న్యూస్‌రీల్. 8-40 కల్పలతశ్రోతలు కోరిన పాటలు. 9-00 ఆంగ్లంలో వార్తలు 9-15 ఢిల్లీనుంచి రిలే. 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం. 11-00 ఆంగ్లంలో వార్తలు. 11-05 జన గణ మన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, మంగళధ్వని. 6-40 ఆంగ్లంలో వార్తలు. 6-45 భక్తిరంజని. 7-00 తెలుగులో వార్తలు. 7-10 సంగీత శిక్షణ. 7-30 కె. రాజలక్ష్మీగానం. 7-45 సూక్తిముక్తావళి. 7-50 బజారు రరలు. 8-00 ఆంగ్లంలో వార్తలు. మ॥ 12-25 చిరామ సంగీతం. 12-30 కార్మికుల కార్యక్రమం. 1-00 మీనాక్షి రామనాథన్. 1-30 ఆంగ్లంలో వార్తలు. 1-40 చిత్రసీమ. 1-50 తెలుగులో వార్తలు. 2-00 చిత్రసీమ. 2-30 బాలానందం. సా॥ 5-55 స్థానిక ప్రకటనలు. 6-00 ఆంగ్లంలో వార్తలు. 6-05 ప్రాంతీయ వార్తలు. 6-25 ముఖ్య ప్రకటనలు. 6-30 వ్యాపారాయిడ్ పాటలు. 7-00 తెలుగులో వార్తలు. 7-15 నేటి కథ. 7-30 సంగీతోత్సవము. 9-00 ఆంగ్లంలో వార్తలు. 9-15 ఢిల్లీ నుంచి రిలే. 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమం. 11-00 ఆంగ్లంలో వార్తలు. 11-10 వాతావరణ సూచన. జన గణ మన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

238 మీ (1060 కిలోసై)

మ॥ 2-00 చిత్రసమీక్ష. సా॥ 6-00 ఎన్. ఎ. మహమ్మద్: ఖయాల్. 8-30 రేడియో న్యూస్‌రీల్. 9-00 మ్యూజిక్. 10-00 జన గణ మన. ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, మంగళగానం. 6.30 నేటి కార్యక్రమ వివరణ. 6-40 ఆంగ్లంలో వార్తలు. 6-45 వందేమాతరం. 10-15 వాద్యసంగీతం. 10-30 మధురగీతం. 10-55 ఆంగ్లంలో వార్తలు. మ॥ 1-30 వాద్యగోష్ఠి. 1-45 చిత్రశకలం. సా॥ 5-30 కార్మికుల కార్యక్రమం. 6-00 చిరామ సంగీతం. 6-15 సంగీతోత్సవము. 7-30 వ్యవసాయదారులకు. 8-00 ఆంగ్లంలో వార్తలు. 8-30 అఖిలభారత సంగీత కార్యక్రమం. 11-00 ఆంగ్లంలో వార్తలు. 11-05 జన గణ మన. ప్రసార సమాప్తి.

మద్రాస్-బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6-57 వందేమాతరం. మంగళధ్వని. 7-00 తెలుగులో వార్తలు. 7-30 సంగీత మంజరి. 7-30 మద్రాసు ఎ వలె. 8-00 ఆంగ్లంలో వార్తలు. మ॥ 1-50 తెలుగులో వార్తలు. సా॥ 6-00 ఆంగ్లంలో వార్తలు. 6-05 మద్రాసు ఎ వలె. 6-15 స్థానిక ప్రకటనలు. వాడియా వార్తలు. 7-00 తెలుగులో వార్తలు. 8-00 చిత్రగానం. 8-30 రేడియో న్యూస్‌రీల్. 9-00 ఆంగ్లంలో వార్తలు. 9-15 ఢిల్లీనుంచి రిలే. 11-00 ఆంగ్లంలో వార్తలు. 11-05 వాతావరణ సూచన. జన గణ మన. ప్రసార సమాప్తి.

స్వేచ్ఛా మార్కెట్టులో చక్కెరధర
హోటళ్లవారి ఆందోళన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఖమ్మం, డిసెంబరు 20 — హోటల్ ఓనర్సు అసోసియేషన్ వారు శ్రీ కొటేశ్వరరావు శ్రీ గిరిధర లాల్‌శర్మ నాయకత్వాన జిల్లా కలెక్టరు శ్రీ ఆమ్రపే అలీఖాన్‌ను కలసి చక్కెరకి కంట్రోలితో మార్కెట్లలో చక్కెరధర విపరీతంగా పెరిగిపోయిందనీ, దీనితో తమబండారాలు, టీ, కాఫీ ధరలు పెంచక తప్పదనీ, అలా పెంచితే వ్యాపారం దెబ్బతినే ప్రమాదం ఉన్నదనీ, లోగడ ఇచ్చినట్లుగా తమ కోటా తమకు ఇప్పించవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

చక్కెరధర స్వేచ్ఛామార్కెట్టులో రు. 5.50 నుంచి అరు రూపాయల వరకు పెరగడంతో చిన్న చిన్న టీ, అంగళ్ళు, క్యాంటీను, దుకాణదారులు వారికొలను మూయవలసి వస్తుందనీ, దీనివల్ల ఆంధ్రదేశంలో రుచి దొరుకులయే ప్రమాదం వున్నదనీ తెలుపుతున్నారు.

బందరు వార్తలు

టెలిఫోన్ ఎక్స్ఛేంజి అభివృద్ధికి పథకాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, డిసెంబరు 21 — స్థానిక టెలిఫోన్ ఎక్స్ఛేంజి 372 కనెక్షన్లతో సూపర్వయిజరు శ్రీ వి. రాజగోపాలరావు ఆధ్యక్షతన పీర్యాదులు లేకుండా పని చేస్తున్నది మరొక వంద టెలిఫోన్ లైను వాడకందారుకు ఇవ్వడానికి పోస్టు మాస్టర్ జనరల్ ఆమోదం పొందినది. కేటిల్స్ వెయడానికి పనిరాక, లెక్కలు రూపొందించి అమోదానికి పంపాలని దుమ్ము పడకుండా అటోమేటిక్ ఎక్స్ఛేంజి మిషనుకు ఎయిర్ కండిషన్ రూం అవసరమని భావిస్తున్నారు.

కుటుంబ నియంత్రణ సదస్సు

బందరు, డిసెంబరు 21 — ఇండియన్ మెడికల్ అసోసియేషన్ - కృష్ణా జిల్లా శాఖ కుటుంబ నియంత్రణ సదస్సు కేంద్ర అధ్యక్షతన "జనాభాను అదుపులో చేయడానికి గర్భస్రావం తప్పనిసరి చేయడం పాధ్యమా? అవసరమా?" అనే అంశం గురించి మునిసిపల్ మాతా శిశు సంక్షేమ కేంద్రంలో సదస్సును నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డా॥ యేసన్ ప్రసిడెంటు డాక్టరు అబ్దుల్ ఫెడ్ మహమ్మద్ అయ్యూబ్ అధ్యక్షత వహించారు.

ప్రభుత్వం ఆసుపత్రి మెడికల్ ఆఫీసరు డాక్టరు టి. నరసింహం, లయన్స్ ఇంటర్నేషనల్ తోన్ మాజీ అధ్యక్షులు శ్రీ ముదునూరి శేషగిరిరావు, ఎల్. ఐ. సి. డివిజనల్ మేనేజరు శ్రీ మాకిన్ని రామారావు, గవర్నమెంటు పీడరు శ్రీ పురగా వెంకటరావు, రాష్ట్ర మెడికల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డాక్టరు తుమాటి సుబ్రహ్మణ్యేశ్వరరావు, డాక్టరు బి. కోటేశ్వరరావు, కృష్ణాజిల్లా వాణిజ్య మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. డి. ఎల్. నరసింహమూర్తి, డాక్టరు పి. అప్పారావు ప్రభృతులు సదస్సులో పాల్గొన్నారు.

ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ

బందరు, డిసెంబరు 21 — కృష్ణాజిల్లా రీజియల్ ట్రాన్స్‌పోర్టు అథారిటీ సమావేశాలు 1966 ఫిబ్రవరి నుంచి 1967 జూలై 31 వ తేదీ వరకు 12 సార్లు జరిగాయి. అందులో కోరం లేక అయిదుసమావేశాలను వాయిదా వేశారు. ఈనెల మంగళ మాజీ శాసనసభ్యులు శ్రీ పి. ఎమిరేశ్వరరావు అనదికారి పనిచేశారు. రాష్ట్ర హోం శాఖ శ్రీ బూరుగడ్డ విరించిన రావు కోరిన సమాచారం మేరకు ఈ వివరాలను తెలియచేసినది.

శాసనమండలికి పోటీ

బందరు, డిసెంబరు 21 — కృష్ణాజిల్లా ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి బందరులోని సెంట్ పీటర్స్ అవి ఆంధ్ర మదనమోహన విద్యాసంస్థల ప్రధానాధ్యాయులు శ్రీ కొల్లిపర రత్నప్రసాద్ పోటీ పడుతున్నారు. ఆయన తరపున ప్రచారం ప్రారంభించారు.

శ్రీ బి. రత్న ప్రసాద్

బందరు, డిసెంబరు 21 — కాపు సంఘాల సమాఖ్యకు కృష్ణా జిల్లా ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి బందరులోని సెంట్ పీటర్స్ అవి ఆంధ్ర మదనమోహన విద్యాసంస్థల ప్రధానాధ్యాయులు శ్రీ కొల్లిపర రత్నప్రసాద్ పోటీ పడుతున్నారు. ఆయన తరపున ప్రచారం ప్రారంభించారు.

ఉపాధ్యాయ పరిషత్తు

బందరు, డిసెంబరు 21 — గజేంద్రగడ్కరీ కమిషన్ సూచనల మేరకు పెరుగుతున్న ధరలకు అనుగుణ్యంగా కనీస వేతనాన్ని కేంద్ర ఉద్యోగులతో సమంగా రాష్ట్ర ఉపాధ్యాయులకు కూడా వర్తింపజేయవలెనని, వచ్చే జనవరి మూడవ వారంలోగా తమ కోర్కెలు పరిపూర్తి కాకుంటే ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ పరిషత్తు కార్యకర్తలు తీవ్రసభలు సమావేశాల సమయంలో అసెంబ్లీముందు నిరాహారదీక్ష నిర్వహించగలరని ఎదమ కార్యకర్తల్యాహక వర్గం సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

బందరులో జరిగిన సమావేశానికి శ్రీ డి. సనీల్‌కుమారశర్మ అధ్యక్షత వహించి ఆమోదించిన తీర్మానాలను రాష్ట్ర అర్థనైజింగ్ కమిటీ శ్రీ పి. బుజంగరావు వేడుకుడ్డ తెలియజేశారు.

ఉపాధ్యాయుల వివిధ సమస్యల గురించి శ్రీయుతులు బర్రిశెట్టి ప్రభాకరరావు, మారిశెట్టి వీరభద్రరావు, పి. రామప్రసాద్ ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ పువ్వాడ శేషగిరిరావు సన్మాన సంఘం ఏర్పాటు

బందరు, డిసెంబరు 21 — కవిపండితులు శ్రీ పువ్వాడ శేషగిరిరావు షష్టిపూర్తి సందర్భంగా వారికి సన్మానం చేయడానికై సన్మాన సంఘాన్ని ఏర్పాటుచేయడానికి శ్రీ పి. యం. పంచాక్షరిరావు ఏర్పాటుచేసిన సభకు శ్రీ అడ్డేపల్లి లక్ష్మణస్వామి అధ్యక్షత వహించారు. సన్మానపత్రాలకి శ్రీ మంగిన పూడి వెంకట సూర్యనారాయణ అధ్యక్షులు, శ్రీ చెరువు సత్య నారాయణ కార్యదర్శి, శ్రీ తొట్టెలగడ్డ సీతారామశాస్త్రి సంయుక్త కార్యదర్శి, శ్రీ నాయుడు వాగేశ్వరరావు కోశాధికారిగా ఎన్నుకున్నారు.

సాహిత్య సభ

బందరు, డిసెంబరు 21 — కృష్ణాజిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ కేంద్ర గ్రంథాలయంలో ఇటీవల జరిగిన సాహిత్యసభకు శ్రీ మల్లాది సూరిబాబు అధ్యక్షత వహించారు. శ్రీధరుడుగా శ్రీ బుచ్చిబాబు అనే విషయం గురించి శ్రీ టి. నారాయణమూర్తి "శ్రీనివాసుడు" సాహితీపేటగా శ్రీ బుచ్చిబాబు అనే విషయం గురించి శ్రీ కె. సత్యనారాయణమూర్తి "విహారి" ప్రసంగించారు. కార్యదర్శి శ్రీ వి. చంద్రశేఖరరావు వందన సమర్పణం కావించారు.

సన్మాన సభ

బందరు, డిసెంబరు 21 — స్థానిక హిందీ ప్రేమిమండలి అధ్యక్షుడు డి. టి. ఎల్ట్టంగారిని శ్రీ పంచాని సుబ్బారావు, పి. హెచ్.డి పొందిన శ్రీ కె. వి. వి. ఎల్. నరసింహారావు పురమందిరంలో 17 వ తేదీ సాయంత్రం కవిపాషా శ్రీ పువ్వాడ శేషగిరిరావు అధ్యక్షతన సన్మానం జరిగింది. తొలుత మండలి అధ్యక్షుడు శ్రీ కొదారి ఆంజనేయులు స్వాగతంచెప్పారు. శ్రీ తొట్టెల వాగ్దేవరావు సన్మానితులకు పేరుపేరుగా సన్మానపత్రాలను సమర్పించారు. సన్మానితులు ప్రసంగించారు. శ్రీ వి. కృష్ణానందరావు, ఎ. శ్రీరామమూర్తి, కె. మధుసూదనరావు, బాదరాజు నరసింహారావు ప్రభృతులు ప్రసంగించారు. సన్మానితులు డాక్టరు బలసాని సుబ్బారావు, డాక్టరు కె. వి. వి. ఎల్. నరసింహారావు సమాధానాలు చెప్పారు.

గుడ్లవల్లేరులో దొంగతనాలు

బందరు, డిసెంబరు 21 — కృష్ణాజిల్లా గుడివాడ ప్రాంతంలో ఇటీవల జరిగిన దొంగతనాలను అదుపులోకి తీసుకువచ్చి తన్నవుపోలీసులు ఏడు కేసులతో సంబంధం కలిగివున్న అయిదుగురు దొంగలను పట్టుకుని గుడివాడ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. వెంకటరత్నం దర్యాప్తు జరిపి దొంగిలించిన ఆస్తిని స్వాధీనం చేసుకొని వారిని అరెస్టుచేసి కోర్టుకు హాజరుపరచగా వారికి ఒక్కొక్కరికి రెండువేలకు తక్కిన శిక్ష విధించారు.

(సినీమా తార మీకు చెప్పుచున్నది!)

'నా సౌందర్య పోషణకోసం లక్స్‌నే వాడతాను'

జనసంఘం మహాసభలు
ఆంధ్ర పతినిధులకు సూచన

విజయవాడ, డిసెంబరు 21 — ఈనెల 28 నుంచి 30 వ తేదీవరకు తెనాలిలో జరిగే అఖిల భారతీయ జనసంఘం మహాసభలకు ఆంధ్ర ప్రదేశ్ నుంచి అయిదు వందలమంది ప్రతినిధులు బయలుదేరుతూనారని, ప్రాంతంలోని పది ముఖ్య కేంద్రాలనుంచి ప్రత్యేక బస్సులు కూడా బయలుదేరుతున్నాయని విభాగ కార్యదర్శి శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు తెలియచేశారు.

ఈ సందర్భంగా ఢిల్లీనుంచి కాలికటకు ప్రత్యేక రైలు నడపుతున్నారని, అది విజయవాడకు 27 వ తేదీ ఉదయం 1 30 గంటలకు 28 వ తేదీ రాత్రి చేరుకుందని ఆయన ప్రకటించారు.

జిల్లా వార్తలు

ఇన్ల్యాండ్ కవర్ల కొరత

బందరు, డిసెంబరు 21 — ఇక్కడి పోస్టాఫీసులలో ఇన్ల్యాండు కవర్లు చాలా కాలంనుంచి లభించడంలేదు. కొరిన దామాషాకు స్టాంపులు కూడా లభించడంలేదు. కవర్లు వుంటే కార్డులకు, కార్డులు వుంటే కవర్లకు కొరత ఏర్పడుతున్నది. పోలు దారు ఇబ్బందిపడుతున్నారు. ఇటీవల ఉత్తరాల బట్వాడాలో కూడా చాలా జాప్యం జరుగుతున్నది.

ఉపాధ్యాయ పరిషత్తు

బందరు, డిసెంబరు 21 — గజేంద్రగడ్కరీ కమిషన్ సూచనల మేరకు పెరుగుతున్న ధరలకు అనుగుణ్యంగా కనీస వేతనాన్ని కేంద్ర ఉద్యోగులతో సమంగా రాష్ట్ర ఉపాధ్యాయులకు కూడా వర్తింపజేయవలెనని, వచ్చే జనవరి మూడవ వారంలోగా తమ కోర్కెలు పరిపూర్తి కాకుంటే ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ పరిషత్తు కార్యకర్తలు తీవ్రసభలు సమావేశాల సమయంలో అసెంబ్లీముందు నిరాహారదీక్ష నిర్వహించగలనని ఎదమ కార్యకర్తల్యాహక వర్గం సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

పశ్చిమం నుంచి రాష్ట్రపు ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలలో పోటీచేయు స్థానాలకు ఉపాధ్యాయ పరిషత్తు ప్రత్యేకంగానో, పరోక్షంగానో పాల్గొనవలెనని అభ్యర్థుల నియామకం విషయంలో పనిచేయు కార్యనిర్వాహక వర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

పశ్చిమం నుంచి రాష్ట్రపు ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలలో పోటీచేయు స్థానాలకు ఉపాధ్యాయ పరిషత్తు ప్రత్యేకంగానో, పరోక్షంగానో పాల్గొనవలెనని అభ్యర్థుల నియామకం విషయంలో పనిచేయు కార్యనిర్వాహక వర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

సన్మాన సభ

బందరు, డిసెంబరు 21 — స్థానిక హిందీ ప్రేమిమండలి అధ్యక్షుడు డి. టి. ఎల్ట్టంగారిని శ్రీ పంచాని సుబ్బారావు, పి. హెచ్.డి పొందిన శ్రీ కె. వి. వి. ఎల్. నరసింహారావు పురమందిరంలో 17 వ తేదీ సాయంత్రం కవిపాషా శ్రీ పువ్వాడ శేషగిరిరావు అధ్యక్షతన సన్మానం జరిగింది. తొలుత మండలి అధ్యక్షుడు శ్రీ కొదారి ఆంజనేయులు స్వాగతంచెప్పారు. శ్రీ తొట్టెల వాగ్దేవరావు సన్మానితులకు పేరుపేరుగా సన్మానపత్రాలను సమర్పించారు. సన్మానితులు ప్రసంగించారు. శ్రీ వి. కృష్ణానందరావు, ఎ. శ్రీరామమూర్తి, కె. మధుసూదనరావు, బాదరాజు నరసింహారావు ప్రభృతులు ప్రసంగించారు. సన్మానితులు డాక్టరు బలసాని సుబ్బారావు, డాక్టరు కె. వి. వి. ఎల్. నరసింహారావు సమాధానాలు చెప్పారు.

రైతులపై అదనపు భారం

విధించవలదని రాష్ట్ర రైతుసంఘం విజ్ఞప్తి

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 21 — ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రతి దుం సమావేశ మొక్క ఇక్కడి జరిగింది. అదనపు శిస్తు విధింపు ఎగుమతిపై నోటీసులు జారీ చేయబడగానే అభ్యంతరాల తెలిపేందుకు పెద్దఎత్తున ఉద్యమం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించి దాదాపు రైతులకు ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది.

పార్లమెంటు సభ్యుడు శ్రీ వి. యల్లారెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఇటీవల జరిగిన అఖిల భారత కిసాన్ సభ, రాష్ట్ర సంఘం నివేదికలను గురించి ప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పై. వి. కృష్ణారావు వివరించారు.

అఖిలభారత కిసాన్ సభకు 22 మంది ప్రతినిధులను ఎన్నుకున్నారు. శ్రీయుతులు వి. ఎల్లారెడ్డి, పై. వి. కృష్ణారావు, ఎస్. అప్పారావు, పై. స్వామిరెడ్డి, కె. రామచంద్రారెడ్డి అఖిలభారత కిసాన్ కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.

తెలంగాణాలో పూర్వపు జాగీర్ గ్రామాలలో ఇదివరకే నిర్వహించిన పరిశీలనా పరిశీలనలకు అనుగుణంగా శిస్తును సవరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ సమావేశం ఒక తీర్మానం ఆమోదించింది. పాత జాగీర్ రేట్ ప్రాతిపదికగా అదనపు శిస్తు విధింపుకు యత్నించి పట్టబడితే రైతులకు పెక్కు ఇక్కట్లు కలుగగలవని హెచ్చరించారు.



హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ ఫొటోగ్రఫర్ మహాసభకు రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు ప్రారంభోత్సవం చేశారు

శ్రీ మురార్జీ దేశాయ్

అహ్మదాబాద్, డిసెంబర్ 21 — ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ డిసెంబర్ 23 నుంది 26 వరకు గుజరాత్‌లో పర్యటిస్తారు.

క్రీడాభిరామం

నెహ్రూ మెమోరియల్ బాడ్మింటన్ టోర్నమెంట్స్

విదేశీ క్రీడాకారులు కూడా పాల్గొనగలరట

న్యూఢిల్లీ, డిసెంబర్ 21 — జనవరి మూడవ తేదీ నుంచి ఇక్కడ ప్రారంభం కానున్న నెహ్రూ మెమోరియల్ ఇంటర్నేషనల్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్స్‌లో పాల్గొనడానికి ఎనిమిది మంది విదేశీ క్రీడాకారులు అంగీకరించారు.

మూడు రోజులపాటు జరిగే ఈ టోర్నమెంట్‌లో పాల్గొనవలసిందిగా 18 దేశాలకు చెందిన 24 మంది అగ్రశ్రేణి ఆటగాళ్ళను ఆహ్వానించడం జరిగింది.

మలేషియా, థాయ్‌లాండ్, ఇండోనేషియా, జపాన్, డెన్మార్క్, ఇంగ్లండు, స్విట్జర్లాండ్, హాలెండ్, జర్మనీ, థాయ్‌లాండ్, న్యూజిలాండ్, కీన్యా సింహళం దేశాలను ఈ టోర్నమెంట్‌లో పాల్గొనడానికి ఆహ్వానించారు. థాయ్‌లాండ్ ఇండోనేషియా తమ క్రీడాకారులను ఈ టోర్నమెంట్‌కు పంపడానికి అంగీకరించారు అయితే పేర్లను ప్రకటించలేదు.

ఇండియాలోని 15 మంది అగ్రశ్రేణి క్రీడాకారులు ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటున్నారు.

చిరాల బాడ్మింటన్ టోర్నమెంట్ ఫలితాలు

చీరాల, డిసెంబరు 21 — ఇక్కడి నిన్న జరిగిన కె. సాల్మన్ మెమోరియల్ బాడ్మింటన్ టోర్నమెంట్ ఈ క్రింది వారు గెలుపొందారు.

పురుషుల సింగిల్స్: పి. హెచ్. రామలింగేశ్వరరావు 15.3 15.11 పాయింట్లతో శ్రీ పి. వి. రామారావుపై ఓడించగా, చార్లెస్ సుందరరావు 15.8, 17.16 పాయింట్లతో హార్డింగ్‌ను ఓడించాడు.

వీమెన్ సింగిల్స్: దుర్కిజీ 11.9, 11.2 పాయింట్లతో ఫ్లారెన్స్‌పై గెలుపొందారు.

పిల్లల సింగిల్స్: ఎ. కె. శంకర్ 8.15, 15.8, 15.10 పాయింట్లతో కె. వి. రామారావుపై ఓడించాడు.

పురుషుల డబుల్స్: పి. వి. రామారావు, ఎం. సత్యనారాయణ, కె. వి. రమణరావు, ఎం. ఎస్ మూర్తులపై 15.1, 15.7 పాయింట్లతో విజయాన్ని సాధించారు. హార్డింగ్, లాజరస్ 18.16, 15.10 పాయింట్లతో కె. ఆర్. ఎస్. వారి, ఆర్. రామమూర్తులను ఓడించారు.

పీటర్ డిసోజా యో. ఎం. కె. శ్రీనివాస్‌లు 15.10, 11.15, 18.15 పాయింట్లతో ఎం. సత్యనారాయణ, పి. వి. రామారావులను ఓడించారు.

మిక్స్‌డ్ డబుల్స్: కె. ఆర్. ఎస్. పాల్ ఫ్లారెన్సులు, పి. వి. రామారావు, దుర్కిజీలపై 17.12, 15.3 పాయింట్లతో గెలుపొందారు. లాజర్ శ్రీమతి లాజరస్, కె. ఆర్. ఎస్ వారి, పారెన్సులపై 15.12, 15.3 స్కోరుతో గెలుపొందారు. హార్డింగ్, మిస్ లాజరస్ 15.12, 15.7 పాయింట్లతో చార్లెస్ సుందరరావు, ఆ. వెల్సాదెటాలను ఓడించారు.

స్టేట్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్

నరసరావుపేట, డిసెంబర్ 21 — ఆంధ్ర స్టేట్ వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీలను రాష్ట్ర మునిసిపల్ కార్యమంత్రి శ్రీ ఎన్. చెంచురామయ్యగారు ప్రారంభోత్సవం చేశారు సభకు శ్రీ రాజ మల్లి రాజ విజయ రామకృష్ణ గుండారావు ఇరిగేషన్ అధ్యక్షత వహించారు. ఆహ్వాన సంఘం గౌరవ కార్యదర్శి శ్రీ పి. హరనాథరావు పోటీలలో పాల్గొంటున్న టీములను పరిచయం చేశారు.

ఏలూరులో బి ఎస్. వి. ప్రసాద్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్

ఏలూరు, డిసెంబర్ 21 — స్థానిక శ్రీరామ క్రికెట్ క్లబ్ జనవరి రెండవ వారం నుంచి బి. ఎస్. వి. మెమోరియల్ క్రికెట్ టోర్నమెంటును ఇక్కడ నిర్వహించనున్నది.

ఎంట్రీలను ఈ నెల 30వ తేదీలోగా పంపాలు. ఎంట్రీ ఫారాలు, ఇతర వివరాలను సెక్రటరీ, శ్రీ రామా క్రికెట్ క్లబ్.

ఇరాన్‌లో రోడ్డు ప్రమాదంలో 32 మంది మృతి

టెహరాన్, డిసెంబరు 21 — పండ్ల తోటలు దెందినవారు ప్రయాణిస్తున్న మోటారు బస్సు హార్డిజిలరీ వద్ద ప్రమాదానికి గురై 32 మంది చనిపోయారు. పీరంతా కెర్మాన్ ప్రాంతంవారని తెలుస్తున్నది. వర్షాలు పడుతున్న ప్రాంతానికి వెళ్ళుతూ ఈ దుర్ఘటన జరిగింది.

బలవంతంగా మతం మార్చడి నేరానికి శిక్ష

రెండేళ్ల జైలు, రు. 5000 జరిమానా: ఒరిస్సా అసెంబ్లీలో బిల్లు ఆమోదం

భువనేశ్వర్, డిసెంబర్ 21 —

బలవంతంగా గాని, ప్రలోభాలవల్ల గాని లేక ఏ ఇతర మోసపు పద్ధతులవల్ల గాని ఒక మతంనుంచి ఇంకొక మతానికి మారడాన్ని నిషేధించే బిల్లును నిన్న ఒరిస్సా శాసన సభ ఆమోదించింది.

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ ఆర్. ఎన్. సింగ్‌దేవ్ ఈ బిల్లును ప్రవేశపెడుతూ ఈ శాసనాన్ని ఉల్లంఘించిన వారికి శిక్ష పడుతుందని అన్నారు. పౌర హక్కులకు ఈ బిల్లు ఏమాత్రం భంగకరంకాదని ఆయన అన్నారు. శాసనాన్ని ఉల్లంఘించినవారికి ఒక సంవత్సరం జైలు కాని, అయిదు వేల రూపాయల జరిమానా కాని లేక రెండూగాని విధించడానికి వీలుంటుంది.

మైనారిటీ వెళ్ళనివారు, స్త్రీలు లేక హరిజనులు, గిరిజనులకు చెందిన వర్గానికి సంబంధించి ఇట్టి నేరం జరిగితే శిక్ష తీవ్రత పెరుగుతుంది. అటువంటి సందర్భాలలో రెండు సంవత్సరాల జైలు, పదివేల రూపాయల జరిమానా విధించబడుతుంది.

ఉద్యోగులకు కరవు భత్యం

మైసూరు ప్రభుత్వం నిర్ణయం

మైసూరు, డిసెంబర్ 21 — కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సమంగా తమ రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు కరవుభత్యం ఇవ్వడం విషయంలో మైసూరు ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నది.

రాష్ట్రప్రభుత్వం నియమించిన వేతన నిర్ణాయక సంఘం ఈ మేరకు సిఫారసు చేసింది. దీనివల్ల అదనంగా రు. 4.5 కోట్లు వ్యయమవుతాయి.

భూకంపానికి గురి అయిన ప్రాంతాలలో డాక్టర్ రావు పర్యటన

బొంబాయి, డిసెంబర్ 21 — భూకంపానికి గురిఅయిన ప్రాంతాలలో పర్యటించడానికి కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నిన్న ఇక్కడికి వచ్చారు. అయనవెంట కేంద్రవ్యవసాయశాఖ డిప్యూటీ మంత్రి డి. ఆర్. దాంపోలాలు వచ్చి మండిలో కూడిన ఒక రాష్ట్రపే ర్తల బృందం కూడా వచ్చింది.

క్రిస్మస్‌కు ప్రత్యేక కానుక!
శ్రీ లీలామహల్ — విజయవాడ
22-12-67 నుండి
రోజూ 3 ఆటలు
24 ఆది, 25 సోమవారం
ఉదయం ఆట కూడా కలదు
సౌండ్ ఆఫ్ మ్యూజిక్
(సినిమాస్కోప్ కలర్)

క్రిస్మస్‌కు ప్రత్యేక కానుక!
నేడే ప్రారంభం!
లీలామహల్ — విజయవాడ
రోజూ 3 ఆటలు
24 ఆది, 25 సోమవారం
ఉదయం ఆట కూడా కలదు



థండర్ ఫ్రమ్ పెకింగ్
(సినిమాస్కోప్ కలర్)
SUVARNA

విపణి వీధి

విజయవాడ, డిసెంబరు 21 —

బులియన్ మార్కెట్

వెండి 1 కిలోగ్రాము	480.00
" 10 గ్రాములు	4.90

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	480.00
పాలకొల్లులో	460.00
అమలాపురంలో	430.00

ధాన్యం (కొత్తవి)

అక్కులు	84.50
వెంబర్లు	41.25

బియ్యం (కొత్తవి)

అక్కులు	72.80
వెంబర్లు	86.42

అపరాలు

కందులు (కొత్తవి)	115.00
మినుములు	135.00
పెసలు	120.00
శనగలు	190.00
వేరుశనక్కాయ	86.9.
వేరుశనగ పప్పు	137.50
వేరుశనగ నూనె	288.20

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, డిసెంబర్ 21 — శ్రీ కె. ఆయన్నకాస్‌రామ్ అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా వున్నాయి. ఫోన్: నెం. (43888)

[ధరలు 100 కే. జి. లకు]

వరి	190.00 260.00
కందులు	143.00 151.00
ఎర్ర కందులు (పిన్నవి)	140.00 145.00
పెసలు	110.00 120.00
మినుములు	125.00 130.00
శనగలు	175.00 180.00
ఉలవలు	62.00 64.00
నల్లం	170.00 190.00
వేరుశనగ	66.00 63.00
మిర్చి	170.00 225.00
వింతవండి	300.00 425.00
ఉల్లిగడ్డలు	26.00 32.00
గోధుమలు	160.00 175.00
కుసుమలు	85.00 88.00
నువ్వులు	190.00 215.00
ఇలాతి పల్లకులు చిన్నవి	112.00 116.00
ఇలాతి పల్లకులు పెద్దవి	150.00 155.00
అముదాలు	125.00 128.00
పత్తి గింజలు	62.00 64.00
పెద్ద కందిపప్పు	225 00 230.00
చిన్న కందిపప్పు	210.00 215.00
మినపపప్పు	165.00 170.00
పెసరపప్పు	160.00 168.00
సిరిశనగపప్పు	2 0.00 240.00
ధనియాలు	110.00 125.00
ఇలాతికాయ	90.00 95.00
పల్లకునూనె (10 కే. జి.)	28.00 28.50
ఎర్ర గోధుమలు	— —
మక్క గోధుమలు	60.00 62.00
శనగపప్పు	— —

భూకంప బాధితులకు సహాయం

మహారాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సేవలు

బొంబాయి, డిసెంబరు 21 — పశ్చిమ రత్నగిరి జిల్లాల నుంచి భూకంప బాధితులను ఇతర ప్రాంతాలకు చేర్చడానికై ఉచితంగా 500 ట్రిప్పులను మహారాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిర్వహించింది. 25 వేల మందిని వారి గమ్యస్థానాలకు చేర్చింది.

భూకంప బాధితులకు ఈ సహాయాన్ని సమకూర్చడానికై మహారాష్ట్ర రోడ్డురవాణా సంస్థ 138 బస్సులను, నాలుగు శకటాలను, ఒక అంబులెన్స్ వ్యాన్‌ను వినియోగించింది.

ఇదికాక బొంబాయి నుంచి ఆహార దాన్యాలు, వస్త్రాలు, ఇతర అవసర సామగ్రిని 17 బస్సులలో చేరవేశారు.

ఈవిధంగా రవాణా సౌకర్యాలను కల్పించడానికై దు 70 వేల మేరకు మహారాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు ఖర్చయింది.

వేతనాలను పెంచాలని కోరుతూ నీంహళంలో కార్మికులు బిరవధికంగా గురువారం నుంచి సమ్మె ప్రారంభించారని కొలంబో వార్త.

ఓరియంట్ ఎలెక్ట్రిక్ మోటారులు



పారిశ్రామిక, వ్యావసాయక రంగాల అవసరాలకు సరిపడినవి

పైన్ టి.ఇ.ఎఫ్.సి.
- హైక్లాస్ ఇన్సులేషన్
- ఎక్కువ విద్యుత్ శక్తి ఉత్పాదన
- రాగిరోటార్‌లు
- దిట్టమైన నిర్మాణం

ఓరియంట్ జనరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
111/1, బి. టి. రోడ్, కలకత్తా-35

డిస్ట్రిబ్యూటర్లు: ఆంధ్రప్రదేశ్‌కు హిందూస్తాన్ టిలర్స్ లిమిటెడ్, 4-3-331 సుల్తాన్ బజార్, హైదరాబాద్ ఫోన్: 43458 గ్రామ్ DEALHIND

ఇప్పుడే కట్టుకోండి



ఎసిసి సిమెంట్
విరివిగా లభిస్తోంది

మీరు వాయిదావేసిన లేక ఆపుచేసిన కట్టడపు పనులను యిప్పుడు చురుకుగా సాగించి పూర్తి చేసుకోండి.

కాంక్రీటు రోడ్డు, కాలి బాట, యిల్లు, ఆఫీసు, స్కూలు, ఆస్పత్రి, పొలములో యిల్లు, పశువుల శాల, నుయ్యి, ఏది కట్టిద్దామనుకొన్నా కావలసినంత ఎసిసి సిమెంటు లభిస్తోంది. దానిని ఎసిసి స్టాకిస్టు ఎవరివద్దనైనా లేక తిన్నగా మా దగ్గర, నిర్ణయింపబడిన చిల్లర ధరలో లేక రైలు చార్జీలు చేర్చిన ధరలో కొనుక్కోండి.

మీ అవసరములకు దయచేసి మీ దగ్గరగానున్న ఎసిసి స్టాకిస్టును లేక ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, 66 ఎ, రాష్ట్రపతి రోడ్, సికిందరాబాదును సంప్రదించండి.





ఎసిసి నాణ్యమైన సిమెంట్ యొక్క చిహ్నము

కట్టడములకు సంబంధించిన సమస్యలకు ఉచిత పారిభాషిక సలహాకు యీ ఎడ్రసుకు వ్రాయండి: ది కాంక్రీట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, రహమత్ బిల్డింగ్, 66ఎ, రాష్ట్రపతి రోడ్, సికిందరాబాదు

ది అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్
ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd, Vijayawada 2, Editor: Narla Venkateswara Rao